## చట్టపరంగా న్యాయం చేస్తాం - ఎస్పీ బిందు మాధవ్

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 96 ఫిర్యాదులు**



**కర్నూలు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జి. బిందు మాధవ్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 96 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, సిఐ శివశంకర్, ఎస్సై పెద్దయ్య నాయుడు పాల్గొన్నారు.

## వర్షాలకు దెబ్బతిన్న నష్ట వివరాల నివేదికలు ఇవ్వండి

**- రోడ్లు భవనాల శాఖ మంత్రి బి.సి.జనార్ధన్‌రెడ్డి**



**నంద్యాల, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న నష్ట వివరాల నివేదికలు వెంటనే ఇవ్వండి అని టెలికాన్ఫరెన్స్ లో అధికారులను రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు పెట్టుబడుల శాఖ మంత్రి బి.సి.జనార్ధన్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం రాష్ట్ర సచివాలయం నుండి టెలికాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, సంభంధిత అధికారులతో మంత్రి సమీక్షించారు. జిల్లాలో భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలు, రోడ్లు, శిథిలావస్థలో ఉన్న మట్టిమిద్దెలు, పారిశుధ్య చర్యలు తదితర అంశాలపై మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వర్షాలు కొనసాగుతుండడంతో నష్ట తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉందని జరిగిన నష్టాన్ని అంచనా వేసి వాస్తవ నివేదికలు అందజేయాలని మంత్రి ఆదేశించారు. గ్రామలలో వర్షాలకు ఆరు పక్కా ఇళ్ళు, పూర్తిగా 43 గృహాలు పాక్షికంగా దెబ్బతిన్నాయన్నారు. పాములపాడు మండలం వేంపెంట గ్రామంలో డయేరియా కేసులు పెరగకుండా 24 గంటల పాటు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సేవలు అంధించాలని వైద్య అధికారులను ఆదేశించారు. జిల్లా కుందూ మద్దిలేరు, పాలేరు వాగుల ప్రవామాలనుఎప్పటికప్పుడు పరిశీలిస్తూ పరివాహక ప్రాంతాల్లో మునిగిన పంటల నష్టాన్ని అంచనా వేయాలన్నారు. మట్టిమిద్దెలు ఉన్న గ్రామాలలో ప్రాణ నష్టం జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వర్షాలతో దెబ్బతిన్న రహాదారులపై నష్ట వివరాలు సేకరించ,ఇ నివేదికలు ఇవ్వాలని రోడ్లు భవనాల, పంచాయితీరాజ్ అధికారులను ఆదేశించారు. దోమల నివారణ సీజినల్ వ్యాదులు ప్రబలకుండా పారిశుధ్య పనులు ముమ్మురంగా చేపట్టాలన్నారు.

# నాగార్జునసాగర్‌కు.. సాగిపోతున్న కృష్ణమ్మ

**: ముమ్మరంగా రెండు జలవిద్యుత్ కేంద్రాలు ఉత్పత్తి**

**: 10గేట్లతో కొనసాగుతున్న నీటివిడుదల**





**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్02, ప్రభాతావార్త** శ్రీశైలం జలశయం నుండి నాగార్జునసాగర్‌కు బారిగా వరద నీరు సాగిపోతుంది. శ్రీశైలం డ్యాంకు అత్యదిక క్యూసేక్కుల నీరు వచ్చి చేరడంతో జలశయం ఇంజనీర్లు నీటిని ఎప్పటికప్పుడు సాగనంపుతున్నారు. ఈక్రమం లోనే శ్రీశైలం కుడి, ఎడమగట్టు రెండు జలవిద్యుత్ కేంద్రాల్లో ఉత్పత్తి ముమ్మరంగా చేయడం జరుగుతుంది. గడచిన ఇరవై నాలుగు గంటల్లో కుడిగట్టు విధ్యుత్ కేంద్రంలో 13.788 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం జరిగింది. అదే విదంగా ఎడమగట్టు విధ్యుత్ కేంద్రంలో 16.393 మిలియన్ యూనిట్ల ఉత్పత్తిని చేయడం జరి గింది. నీలం సాగర్ డ్యాంలో కృష్ణమ్మ ఉప్పొం గుతుంది. బారిగా వరద నీటితో జలకళను సంతరించుకుంది. శ్రీశైలం రిజర్వయర్‌కు వరద నీటి ఉధృతి మరింత పెరగడంతో జలశయం 10 రెడియల్ క్రస్ట్‌గేట్ల స్పిల్‌వే గుండా 4,71,730 క్యూసేక్కుల నీటిని దిగువ సాగర్‌కు విడుదల చేయడం జరుగుతుంది. ఒకోక్క క్రస్ట్‌గేటును 20 అడుగుల ఎత్తుమేరకు తెరచి నీటిని విడుదల చేయడం జరుగుతుంది. అదే విధంగా కుడిగట్టు జలవిధ్యుత్ కే ంద్రం నుండి విధ్యుత్ ఉత్పత్తి అనంతరం 29,903 క్యూసేక్కుల నీరు, ఎడమగట్టు జలవిధ్యుత్ కేంద్రం నుండి 37,882 క్యూసేక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది. జూరాల నుండి సాగివచ్చిన గంగమ్మ డ్యాంలో తోనికిసు లాడుతుంది. ఎగువన ఉన్నా జూరాల స్పిల్‌వే ద్వారా 3,01,320 క్యూసేక్కుల నీరు, విధ్యుత్ ఉత్పత్తి గుండా 19,485 క్యూసేక్కులు, సుంకేసుల నుండి 4,479 క్యూసేక్కుల నీరు, మొత్తం 3,25,284 క్యూసేక్కుల నీరు శ్రీశైలం డ్యాంకు వచ్చిచేరుతుంది. ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వయర్ నీటిమట్టం సోమవారం సాయంత్రం 6గంటల సమయానికి 884.10 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్ధ్యం 210.5133 టియంసిలుగా నమోదు అయింది.



## పెన్షన్ల పంపిణీలో కర్నూలు జిల్లా టాప్

**కర్నూలు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** సెప్టెంబర్ మాసంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ లో 99.47 శాతంతో కర్నూలు జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానం లో నిలిచింది. కర్నూలు జిల్లాలో మొత్తం 2,42,583 పెన్షన్‌లు ఉండగా అందులో 2,41,293 పెన్షన్‌లను పంపిణీ చేసి జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచింది. గత ఆగస్టు మాసంలో కూడా పెన్షన్ల పంపిణీలో 98.03 శాతంతో జిల్లా రాష్ట్రంలో టాప్‌లో నిలిచింది. వరుసగా రెండు నెలలూ పెన్షన్ల పంపిణీలో జిల్లా అగ్రస్థానంలో నిలవడం విశేషం. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డెత్ కేసులు తీసివేయడం, 50 మందికి ఒక పెన్షన్ పంపిణీ అధికారిని నియమించుకోవడం, పెన్షన్ దారులకు ముందుగా సమాచారం అందించడం వంటి ప్రణాళికా బద్ధమైన చర్యల వల్ల పెన్షన్ల పంపిణీలో జిల్లా అగ్రస్థానంలో నిలుస్తోంది.

## శ్రీశైల మల్లన్నకు సహస్త్ర దీపార్చనలు



**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్02, ప్రభాతవార్త** శ్రీశైలక్షేత్రంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లకు సోమవారసేవలను శాస్త్రోక్తంగా నిర్వహిం చారు. రాత్రి ఉభయదేవాలయ ప్రాంగణంలోని పురాతన మండపంలో సా ్వమిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు సహస్త్రదీపార్చన జరిపారు. ముందుగా ఉత్సవరులకు ప్రత్యేక అర్చనలు, హారతి పూజలు జరిపి తదుపరి వెయ్యి దీపాలు వెలిగించి దీపార్చన నిర్వహించారు. అనంతరం ఉభయదే వాలయ ప్రాంగణంలో స్వామిఅమ్మవార్లకు వెండిరథోత్సవ సేవ జరిపారు. మల్లన్నకు అత్యంత ప్రీతికరమైన రోజుగా భావించే సోమవారం స్వామిఅమ్మవార్లకు శాస్త్రబద్దంగా దీపార్చన, వెండిరథసేవలు నిర్వహించడం ఆనవాయితి. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఓ డి.పెద్దిరాజు, అర్చకస్వాములు, వేద, ఆగమ పండింతులు పాల్గోనా ్నరు.



## స్వామి స్పర్శతో.. పులకరించిన తుంగభద్రమ్మ..!

**- నృసింహ స్వామి నామ స్మరణతో మారు మ్రోగిన తుంగతీరం..**
**- ఘనంగా ఉరుకుంద ఈరన్నస్వామి పల్లకోత్సవం**
**- అడుగడుగున ఆధ్యాత్మికం... స్వామికి నీరాజనం..చక్రస్నానం..**







**కోసిగి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త** తుంగభద్ర నది తీరం ఆధ్యాత్మి కంగా మారింది.. నృసింహస్వామి నామ స్మరణతో తుంగభద్రమ్మ పులకరిం చింది.. జై జై ఈరన్నస్వామి అంటూ నది తీర ప్రాంతం మారుమ్రోగింది.. స్వామివారికి భక్తులు అడుగడుగున నీరాజనం పలికారు. ప్రత్యక్షదైవమైన శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామిని సోమవారం కోసిగి మండల పరిదిలోని పాత కందుకూరు గ్రామం వద్ద నున్న తుంగభద్ర నదీకి పుణ్యస్నానాలు చేయించేందుకు ఉరుకుంద ఆలయ అర్చకులు, భక్తులు పల్లకిలో తీసుకొచ్చారు. శ్రావణమాసంలో నెలరోజుల పాటు నిత్యం పూజలు అందుకున్న ఈరన్న స్వామి చివరి వారమైన సోమవారం తుంగభద్ర నదీకి పల్లకిలో బయలుదేరడంతో అర్చకులు ఉరుకుందలోని స్వామివారి ఆలయ తలుపులు మూసివేస్తారు. దీంతో దేవాలయంకు వచ్చిన భక్తులు మూసిఉన్న గుడిముందే ద్వారానికి టెంకాయ కొట్టి తమ ముడుపులు చెల్లించుకుంటారు. ఇక కోసిగి మండలానికి ఈరన్నస్వామి పల్లకిలో వెళ్లడంతో ఆయన వెళ్లె ప్రతి గ్రామంలో ప్రజలు, ముఖ్యంగా ఉరుకుంద ఈరన్న స్వామి భక్తులు ఆత్మీయతతో స్వాగతం పలికి పండుగ చేసుకున్నారు. ప్రధాన కేంద్రమైన కందుకూరు గ్రామంలో ప్రత్యేక ఉత్సవాలు నిర్వహించారు. అలాగే నదీతీర గ్రామాలైన అగసనూరు, కడదొడ్డి, లక్ష్మినగర్, కామన్‌దొడ్డి, అర్లబండ, తిప్పలదొడ్డి, అగస నూరు, తదితర గ్రామాలలో ప్రజలు ఈరన్నస్వామికి ఆధ్యాత్మి కంగా స్వాగతించి బంధువులతో కలిసి పండుగను చేసుకుని సంబరాలు నిర్వహిం చారు. పాత కందుకూరు గ్రామ సమీపంలోని రామలింగేశ్వర దేవాలయం ప్రక్కన ఉన్న తుంగభద్ర నదీలో వేలభక్త జనుల మధ్య స్వామివారికి జలాభిషేకం వేదపండితులు చేయించారు. అనంతరం నదిలో పుణ్య స్నానం చేసిన వారికి పాపాలు తొలగిపోతాయని భక్తులు నీటిలో మునకలు వేశారు. ఈరన్నస్వామి పల్లకి ఊర్లో ఉన్నంతవరకు దేవుడు తమవద్దకు వచ్చాడని భక్తులు వివిద సాంస్కృతిక వేడుకలు నిర్వహిం చారు. ముఖ్యంగా పరుగుపందెం, రాళ్లుఎత్తడం, కర్రస్వాము, ఇతర గ్రామీణ క్రీడలను కన్నులవిందుగా చేశారు. అలాగే ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు చోటుచేసు కోకుండా సీఐ మంజునాథ్ నేతృత్వంలో ఎస్ఐ చంద్రమోహన్ పోలీసు బందోబస్తు నిర్వహించారు. అనంతరం సాయంత్రం స్వామి వారు పల్లకిలో ఉరుకుందలోని దేవాలయంకు తిరిగి వెళ్లడంతో ఉత్సవాలు ముగిసాయి.

## రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు..

**- గడివేముల మండలాన్ని ప్రగతి పథంలో నడుపుతా**
**- తుఫాన్‌పై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష - ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి**



**గడివేముల, సెప్టెంబర్02, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారంనాడు ఎంపీడీఓ అలల్మరాజు శ్రీనివాసులు, ఎమ్మార్వో విద్యాసాగర్, మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, సర్పంచ్ రవణమ్మల అధ్యక్షతన గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు, తుఫాన్‌పై మండలంలోని అన్నిశాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ అధిక వర్షాలు పడుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు ప్రజలతో సమస్యలను తెలుసుకొని వర్షాభావ పరిస్థితులను, సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. సమస్య రాకముందు, విపత్తు రాకముందే జాగ్రత్తగా ఉండాలన్నారు. గ్రామాల్లో కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేటట్లు చూడాలని, అదేవిధంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని, గ్రామాల్లో ఇంటి పరిసరాల్లో ఎక్కడ కూడా నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని, నీటి ట్యాంకులను శుభ్రపరుస్తున్నారా లేదా అనేది ప్రత్యక్షంగా అధికారులు దగ్గర ఉండి చూసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమవ్యాప్తిని అరికట్టేవిధంగా చర్యలు ఈసుకోవాలన్నారు. రైతులందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షం పడిన సమయంలో తమ పొలం ఎంతవరకు తడిచింది, పొలంలో ఎంతమేరకు నీరు వచ్చాయని, నీరు ఏమైనా ఆగాయా అని చూడడానికి వెళ్లే సమయంలో విద్యుత్ స్తంభాలు, వైర్లు, స్టార్టర్‌లను, మోటార్లను ఆన్ చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో సమస్యలను విస్మరించడం వల్లే ఇప్పుడు మనకు ఈ స్థితి ఏర్పడిందన్నారు. గడివేముల మండలవ్యాప్తంగా ఆరు ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని, ఒక ఇల్లు పూర్తిగా దెబ్బతిందన్నారు. వీటికి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల భవిష్యత్ మేలు కోసమే కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ విద్యాసాగర్, మండల కన్వీనర్‌దేశం సత్యనారాయణరెడ్డి, సర్పంచ్ రవణమ్మ, అన్నిశాఖల అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పవన్ బర్త్‌డే.. కూటమి ఒకే వేదిక..!

**- ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే చిట్‌చాట్**
**- దూరంగానే నాయకులు**
**- కరచాలనం తిరస్కరించిన తిమ్మప్ప**



**ఆదోని, సెప్టెంబరు 2, ప్రభాతవార్త** జనసేన అధ్యక్షుడు, రాష్ట్ర డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకల సందర్భంగా ఆదోనిలో కూటమి నాయకులు ఒకే వేదిక మీద ఆశీనులయ్యారు. సోమవారం జనసేన ఇంచార్జ్ మల్లప్ప అధ్యక్షతన ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేశాడు. ఈ కార్యక్రమానికి కూటమి నాయకులను ఆహ్వానించాడు. ముందుగా వచ్చిన మాజీ ఎమ్మెల్యే కుర్చీలో కూర్చొని ఉండగా, గుడిసె కృష్ణమ్మ దూరంగా వెళ్లి నిలబడి ఇతరులతో ముచ్చట పెట్టింది. తర్వాత ఎమ్మెల్యే పార్థసారథి రాగా అందరు ఒకే దగ్గర కూర్చున్నారు. మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత ఎమ్మెల్యేలు మాట్లాడుతూ మీడియాకు కనిపించినా ఇష్టం లేకున్నట్లు కనపడ్డారు. అనంతరం అందరూ కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమం జరిగేంతవరకు కూటమి కార్యకర్తల్లో ఉత్కంఠ నెలకొంది. ఇప్పుడైనా కలుస్తారా..లేక ఎవరి దారి వారిదేనా..అని కొందరు బిజెపి, జనసేన ఇద్దరూ బాగున్నారు ఎటుచూసినా టిడిపినే దూరం చేశారని గుసగుసలు మాట్లాడుకున్నారు. మాజీ ఎమ్మెల్యే అనుచరులు దూరంగా నిలబడ్డారు. చివరికి ఇంటికి పోయే తరుణంలో దూరంగా ఉన్న టిడిపి మాజీ కౌన్సిలర్ తిమ్మప్పను చూసి ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి దగ్గరకు వచ్చి కరచాలనం చేయడానికి చేయిచాపగా తిమ్మప్ప చేయికలపడానికి నిరాకరించడంతో అక్కడున్నవారు అందరూ అవాక్కయ్యారు. చేసేది ఏమిలేక ఎమ్మెల్యే వెనుదిరిగి పోయాడు. కూటమి నాయకులు ఎప్పుడు ఒక్కటవుతారా అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

**సిఎం గ్రీవెన్స్‌ను త్వరితగతిన పరిష్కరించండి - కలెక్టర్ రంజిత్ బాషా**



**కర్నూలు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అర్జీల పరిష్కారం పురోగతిపై సమీక్షించారు. పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్‌కు సంబంధించి గడువు దాటిన అర్జీలు జీరో ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. అదే విధంగా రీఓపెన్, సిఎం గ్రీవెన్స్ లపై కూడా దృష్టి పెట్టాలన్నారు. రీఓపెన్ కేసులపై కలెక్టర్ శాఖల వారీగా సమీక్షించారు. ప్రధా నంగా రెవెన్యూ, పోలీస్ శాఖల్లో రీ ఓపెన్ కేసులు ఎక్కువగా ఉన్నాయన్నారు. రెవెన్యూ శాఖకు సంబంధించి అర్జీలు రీ ఓపెన్ కాకుండా జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ సమీక్ష చేయాలని సూచించారు.. 15 రోజులకు ఒకసారి ఈ రిపోర్ట్ పై తాను కూడా సమీక్ష నిర్వహిస్తానని కలెక్టర్ తెలిపారు..మిగిలిన శాఖల్లో కూడా అర్జీలు రీఓపెన్ కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 56 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటిని త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. శాఖల వారీగా పెండింగ్ ఉన్న శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. సిఎం కార్యాలయ అర్జీలకు సంబంధించిన నివేదికను నేరుగా డిఆర్ఓకు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు..వసతి గృహాల తనిఖీ నివేదికను సంబంధిత పోర్టల్ లో అప్లోడ్ చేయాలని తనిఖీ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, ఇంఛార్జి డిఆర్ఓ చిరంజీవి, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ప్రజల ఆర్జీలకు సంపూర్ణ పరిష్కారం



**కర్నూలు మున్సిపల్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్తః** నగర పాలక సంస్థ కారా ్య లయంలో ప్రతిసోమవారం వచ్చే ఆర్జీలను సంపూర్ణంగా పరిష్కరించాలని కమిషనరు పివి రామలింగేశ్వర్ అధికారు లను అదేశించారు. సోమవారం నగర పాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్య క్రమానికి ప్రజల నుంచి 17 ఆర్జీలు వచ్చాయి. వాటన్నింటిని జవాబుదారి తనంతో గడువులోపు పరిష్కరించాలని అధికారులకు కమిషనర్ సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన కొన్ని ఆర్జీలు నాగేంద్ర నగర్ నుందు రహదారులు, మురుగు కాల్వలు నిర్మించాలని స్థానికులు కె వెంకటేశ్వర్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి తదితరులు కోరారు. వాసవినగర్‌లోని తమ కాలనీలో తాగునీటి పైపులైన్ నిర్మించాలని డికె నాగేశ్వర్‌రావు కోరారు. చెక్‌పోస్టు సమీపంలో జోహరాపురం రోడ్డున టీచర్స్ కాలనీ నందు రహదారి అన్యాక్రాంతం చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని స్థానికులు జంపాల మదుసూధన్‌రావు ఫిర్యాదు చేశారు. కల్లూరు పరిధిలో తమ భూమిని సర్వేచేసి సరిహద్దులు గుర్తించాలని యజమాని కె రవికుమార్ కోరారు. సోమిశెట్టి నగర్, గౌతమ్ నగర్ కాలనీల్లో రహదారి మురుగు కాల్వలు నిర్మించాలని స్థానికులు రామస్వామి, భీమేశ్వర్‌రెడ్డి, శ్రీనివాసులు, ఆశోక్‌లు కోరారు. కార్య క్రమంలో ఆరోగ్యధికారి విశ్వేశ్వర్‌రెడ్డి, డిసిపి సంధ్య, ఆర్ఓ జునైద్, మేనేజరు ఎన్ చిన్నరాముడు, కార్యదర్శి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య డిపిఓ ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిమాన్వితుడు..గంజహళ్ళి బడేసాహెబ్

గోనెగండ్ల సెప్టెంబరు 2 ప్రభాతవార్త

కులమతాలకు అతీతంగా..భక్తుల గుండెల్లో మహిమాన్వితుడుగా విరాజిలుతున్న గంజహళ్ళి బడేసాహెబ్‌స్వామి వారికి ప్రతి అమావాస్య, ప్రతిగురువారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.గురువారం పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చి ఫాతేహాలు నిర్వహించుకోని రాత్రి నిద్రా చేస్తే మంచిదని భక్తులు నమ్ముతరు. మహత్మ బడేసాహెబ్‌స్వామి చిన్న వయస్సు నుంచే నమ్మశక్యం కాని మహిమలు చూపించేవారని భక్తులు పెర్కొంటారు.బడేసాహెబ్‌స్వామి తాను ఉన్నచోటి ను ంచే ప్రముఖ్య పుణ్యక్షేత్రలను భక్తులకు చూపించే వారని ,ఎన్నో మహిమలు చుపించి భక్తులను మైమరింపిచేవారని దర్గా పీఠధిపతులు గ్రామా పెద్దలు తెలిపారు.ఇక్కడకి వచ్చే వేలది భక్తులకు ప్రతి గురువారం ఉచితంగా అన్నదానం కార్యక్రమం చెపడుతారు. అలాగే ప్రతి అమావాస్య రోజున భక్తులకు ఉచిత అన్నదానం చేస్తున్నాట్లు దర్గా నిర్వహకులు తెలిపారు

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన అధికారులు..!

పత్తికొండ,సెప్టెంబరు 2,ప్రభాతవార్త

మండలంలో గత రెండ్రోజులుగా కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న పంటలను అధికారులు సోమవారం పరిశీలించారు. మండల పరిధిలోని జూటూరు,చిన్నహుల్తి, పెద్దహుల్తి,పత్తికొండ గ్రామాలలో ఏరువాక డాట్ సెంటర్ కర్నూలు వ్యవసాయ ప్రధాన శాస్త్రవేత్త సుజాతమ్మ,కృషి విజ్ఞాన కేంద్రం బనవాసి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ రాఘవేంద్ర,మండల వ్యవసాయ అధికారి వెంకటరాముడు,రైతు సేవా కేంద్రాల సిబ్బంది విహెచ్‌ఏ సుమలత,ఎంపిఈఓలు రాధాభాయి,మాబునీసాలు పంటపొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాల నుండి పంటలను కాపాడుకొనేందుకు పంటలలో అధికనీరు నిల్వకుండ పొలాల్లో ఉన్న నీటిని తీసివేసే విధంగా చర్యలు తీసుకోవాలని అలాగే పంటల వారిగా కొన్ని రసాయన మందులను పిచికారి చేసుకోవడం వలన పంటలను వర్షాల నుండి కాపాడుకోవచ్చున్నారు. అలాగే వర్షాల నుండి పంటలను కాపాడుకునేందుకు రైతులు చేపట్టవలసిన యాజమాన్య పద్దతులను రైతులకు తెలియజేశారు.

## అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

-డిఎస్పీ రామాంజినాయక్

**కొత్తపల్లి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్తః** గ్రామాల్లో అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆత్మకూరు డిఎస్పీ రామాంజినాయక్ హెచ్చరించారు. ఆయన సోమవారం కొత్తపల్లి ఎస్‌ఐ కేశవ ఆధ్వర్యంలో నందికుంట గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేశారు. రోడ్డు ప్రమాదాలు, మహిళలకు గట చట్టాలు, బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు. ఎవరైనా గ్రామాల్లో అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అందరు ఐక్యమత ్యంగా శాంతియుతంగా కలిసి మెలగాలని సూచించారు. ఎడతెరిపిలేని వర్షాలు పడుతున్నాయి కాబట్టి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే అనారోగ్యభారిన పడకుండా ఉంటారన్నారు. అదేవిధంగా అన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరిచత వ్యక్తుల నుంచి ఫోన్ కాల్స్ వస్తే చాకచక్యంగా వ్యవహరించి మోసపోకుండా జాగ్రత్త పడాలన్నారు. ఆత్మకూరు గ్రామీణ సిఐ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 11 మంది పేకాటరాయుళ్ల అరెస్ట్

- రూ.44,210 నగదు స్వాధీనం

**ఆదోనిటౌన్, సెప్టెంబర్02, ప్రభాతవార్త;** పట్టణశివారులోని అమరావతినగర్‌కు వెళ్లే రహదారిలో పేకాట ఆడుతున్న 11 మందిని అరెస్టు చేసినట్లు వన్‌టౌన్ సీఐ శ్రీరామ్ సోమవారం విలేకరులకు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.44,210, 52 పేక ముక్కలను సీజ్ చేసి వారికి కౌన్సెలింగ్ ఇచ్చినట్లు చెప్పారు. ఎవరైనా చట్ట వ్యతిరేకంగా జూదం ఆడినా, నిర్వహించినా అలాంటివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారు ఎంతటివారైనా వదిలిపెట్టే ప్రసక్తేలేదని హెచ్చరించారు.

## ప్రజలు సంతృప్తి చెందేలా సేవలు అందించాలి

**కర్నూలు మున్సిపల్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్తః** అయా సచివాలయకు వచ్చే ప్రజలు సంతృప్తి చెందేలా సేవలు అందించాలని నగర పాలక సంస్థ కార్యాలయ మేనేజరు ఎన్ చిన్నరాముడు సిబ్బందికి సూచించారు. సోమవారం కొత్తపేటలోని 127, 128, 129, 132 సచివాలయాలను మేనేజరు అకస్మిక తనిఖీలు చేశారు. ఈసందర ్భంగా సచివాలయ సిబ్బంది పనితీరును మేనేజరు సమీక్షించారు. సిబ్బంది హాజరు, వినతుల మూమ్మెంట్, రిజిష్టర్‌లను పరిశీలించారు. విధుల నిమిత్తం బయటకు తిరిగే సిబ్బంది మూమ్మెంట్ రిజిష్టర్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని అదేశించారు. పన్ను వసూళ్ళ పురోగతిపై అరాతీసిన మేనేజరు పన్ను వసూళ్ళను మరింత మెరుగుపరచాలని సూచించారు.

## అట్టహాసంగా జనసేన పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం

- కార్యకర్తలకు అండగా ఉంటాం
- జనసేన పార్టీ ఉమ్మడి జిల్లాల కో-ఆర్డినేటర్ చింత సురేష్‌బాబు



**గడివేముల, సెప్టెంబర్02, ప్రభాతవార్త;** ప్రజలకు సేవ చేసేందుకు డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ జనసేన పార్టీని ప్రారంభిం చారని ఉమ్మడి జిల్లాల జనసేన పార్టీ కో ఆర్డినేటర్ చింతా సురేష్‌బాబు అన్నారు. సోమవారంనాడు మండలకేంద్రమైన గడివేములలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభోత్స వ కార్యక్రమంలోముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండంలో జనసేన పార్టీ కార్యకర్తలు క్రియాశీలకంగా వ్యవహరించడంలో ధరణి చంద్రమోహన్, మహ్మద్‌రఫీ కృషి చేశారన్నారు. మండలకేంద్రమైన జనసేన పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసినందుకు వారిని అభినందించారు. జనసైనికులు, టీడీపీ, బీజేపీ నాయకులతో సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సోషల్ మీడియాలో కూటమి ప్రభుత్వంపై వైసీపీ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాన్ని తిప్పి కొట్టాలని జనసైనికులకు పిలుపునిచ్చారు. జనసైనికులు ఏవైనా సమస్యల ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, పార్టీ కార్యాలయంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ చింతసురేష్‌బాబు, సుబ్బయ్య, మధుబాబు, టీడీపీ మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, గడివేముల మండల జనసేన నాయకులు ధరణి చంద్రమోహన్, మహ్మద్‌రఫీ, పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ వీరాభిమాని బీవీఎన్ రాజు, ఐ టీడీపీ నాయకులు బాబునాయక్, జనసేన నాయకలు, కార్యకర్లఉ పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి... నష్టపరిహారం అందించేందుకు కృషి

**కొత్తపల్లి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్తః** వర్షాల కారణంగా నీట మునిగిన పంటల నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు నష్టపరిహారం అందించేందుకు కృషిచేస్తామని నంద్యాల జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణారెడ్డి అన్నారు. ఆయన సోమవారం ఆత్మకూరు ఏడిఏ ఆంజనేయ, శాస్త్రవేత్త రాజకుమారి, బాలాజీ నాయక్‌లతో కలిసి కొత్తపల్లి మండలంలోని దుద్యాల, నందికుంట గ్రామ సమీపంలోని నీట మునిగిన మొక్కజొన్న పంటను పరిశీలించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు జిల్లాలో 45 వేల హెక్టార్‌లలో మొక్కజొన్న పంటనుసాగుచేశారు. వాటిలో 10 వేల హెక్టార్‌లలో మొక్కజొన్న పంట దెబ్బతిన్నట్లు ప్రాథమిక నివేదిక అందిందన్నారు. ఆత్మకూరు డివిజన్‌పరిధిలో సుమారు 3వేల హెక్టార్‌లలో దెబ్బతిందన్నారు. పంటలు కంకిదశలో ఉన్నాయని నీరు నిల్వ ఉంటే విత్తనాలు దెబ్బతినే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తదుపరి చర్యలు చేపడతామన్నారు. అనంతరం నీటి మునిగిన పంటల్లో తీసుకోవాల్సి న జాగ్రత్తలపై రైతులకు శాస్త్రవేత్తలు పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహేష్, వ్యవసాయ సహయకులు శేషు, శివకృష్ణ నాయక్ మరియు రైతులు పాల్గొన్నారు.

## కమిటీ సభ్యులకు హెచ్చరిక జారీ చేసిన సీఐ

**కొలిమిగుండ్ల, సెప్టెంబర్2, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణంలో వినాయక ఉత్సవాలను పురస్కరించుకుని అన్ని గ్రామాల్లోని వినాయక మండపాల కమిటీ సభ్యులతో సీఐ రమేష్‌బాబు సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రమేష్ బాబు మాట్లాడుతూ పండుగ సందర్భంగా గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విగ్రహాల వద్ద హిజ్రాలుగాని, డ్యాన్స ర్లకుగాని, డీజేలకుగాని ఎలాంటి అనుమతిలేదని తెలిపారు. విగ్రహం వద్ద ఎలాంటి గొడవలు జరిగినా కమిటీదే పూర్తి బాధ్యత అని తెలియజేశారు. విగ్రహం ఏర్పాటు చేయదలుచుకున్నవారు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని తెలియజేశారు. నివజ్జనం రోజు కోడిగుడ్లతో కొట్టుకోవడంకాని, మహిళల పై రంగులు చల్లడంకాని చేయకూడదని తెలిపారు. మహిళలను గౌరవించాలని తెలిపారు. నిమజ్జనం రోజు చిన్న పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని తెలియజేశారు. విగ్రహం వద్ద పాత పద్దతిలో కోలాటాలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు సాంప్రదాయబద్దంగా జరుపుకోవాలని తెలియజేశారు. నేను చెప్పిన విధంగా కాకుండా ఎవరైనా ఏ కార్యక్రమం చేపట్టినా వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## మడమ తిప్పని..మహానేత..వైఎస్సార్..!

- వైసిపి మండల కన్వీనర్ ఈరన్న

**ఆలూరు,సెప్టెంబరు 2,ప్రభాతవార్త :** మడమ తిప్పని..మహానేత..దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని వైసిపి మండల కన్వీనర్ ఈరన్న,మాజీ ఎంపిటిసి గోపాల్,రిటైర్డ్ తహశీల్దార్ మాదన్నలు అన్నారు. సోమవారం పట్టణంలోని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి వైకాపా నాయకులు,కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివచ్చి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అర్హులైన ప్రతిఒక్కరికి అభివృద్ధి,సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతిఒక్కరి మదిలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. విద్యార్థుల కోసం ఫీజురీయింబర్స్ మెంట్,రాజీవ్ ఆరోగ్యశ్రీ తదితర ఎన్నో పథకాలకు శ్రీకారం చుట్టారన్నారు. రచ్చబండ కార ్యక్రమానికి వెళుతూ ప్రమాదవశాత్తు ఆ మహానేత కన్నుమూశారన్నారు. ఆయన ఆశయాలను తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎల్లప్ప,సోమశేఖర్,మల్లికార్జున,వెంకటేష్,పత్తికొండ రాజు తదితరులున్నారు.

## రాష్ట్ర,గ్రామాల అభివృద్ధికి కృషి చేయండి

- ఆలూరు నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ తెర్నేకల్ వెంకప్ప

హొళగుండ,సెప్టెంబరు 2,ప్రభాతవార్త

రాష్ట్ర,గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఆలూరు నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ తెర్నేకల్ వెంకప్ప అన్నారు. సోమవారం డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు హొళగుందలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రశ్నించే నాయకత్వాన్ని తయారు చేసిన ఘనత ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌దేనన్నారు. ప్రతి గ్రామంలో జనసేన జెండాను ఎగురవేయడమే తమ ధ్యేయమన్నారు. టిడిపి,బిజెపిలకు గొడుగులాగా జనసేన చేయూతనిస్తుందన్నారు. అందరు కలిసికట్టుగా టీంలను ఏర్పాటు చేసుకుని ముందుకు పోవాలన్నారు. ప్రతి పార్టీలో చిన్నచిన్న లోపాలు ఉంటాయని వాటిని సరిచేసుకోవాలన్నారు. ఆలూరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ది చేసేందుకు అందరు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో గ్రామసభలు పెట్టుకుంటూ తమ గ్రామాల్లో ప్రధానమైన సమస్యలపై చర్చించి గ్రామాలను అభివృద్ది పరచుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 13,326గ్రామాల్లో గ్రామసభలు ఏర్పాటు చేసి అన్ని గ్రామాల రూపురేఖలు మార్చాలని తీర్మాణం చేసిన ఘనత పవన్‌కళ్యాణ్‌దేనన్నారు. వచ్చే ప్రతి నిధిని అవసరమున్నచోట ఉపయోగించాలన్నారు. మండలానికి రూ.2కోట్ల నిధులు మంజూరయ్యాయని సిసిరోడ్లు,డ్రైనేజీల మరమత్తులు చేయించాలన్నారు. ఎన్‌డిఏ కూటమి నాయకులు పార్టీలకు అతీతంగా సమావేశమై సమస్యలను నడుం కట్టుకుని నిలబడాలన్నారు. పార్టీలకు ఎవ్వరు కూడా భజన చేయకూడదన్నారు. ఏ రాజకీయ నాయకుడైనా తప్పు చేస్తే ప్రశ్నించే హక్కు తమకుందన్నారు. గతంలో సమర్థులు ఇంట్లోకూర్చొని అసమర్థులు రాజకీయాలు పాలించారన్నారు. అలాంటి అసమర్త రాజకీయాలు ఏ పార్టీకి కూడా మంచిది కాదని సూచించారు. అంతకుముందు భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్,వాల్మీకి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల కన్వీనర్ అశోక్,వరాల వీరేష్,చిన్నమంజు,బాగోడి శీను,సిద్దార్థ,దిడ్డి తిక్కస్వామి,పెద్దహ్యాట శ్రీరంగ,రారావి సిద్దు,మల్లికార్జున,టిడిపి,బిజెపి,జనసేన నాయకులు ప్రసాద్,పీరన్న,రాము,తోక వెంకటేష్, నబీరసూల్,జాకీర్,మోయిన్,బాగోడి రాము,చిదానంద తదితరులున్నారు.

## భారీగా కురిసిన వర్షాలకు కూలిన మట్టిమిద్దెలు

: ఇల్లుమంజూరుచేయాలనీ కోరుతున్న బాధితులు



**పగిద్యాల, సెప్టెంబరు 2,ప్రభాతవార్త :** బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనంవల్ల భారీగా రెండు రోజులుగా కురిసిన వర్షాలకు 12 మట్టిమిద్దెలు పాక్షికంగా దెబ్బతిన్నాయనీ పగిద్యాల తహశీల్దార్ యం.శివరాముడు సోమవారం తెలిపారు. ముందు జాగ్రత్తగా తహశీల్దార్ శివరాముడు, రిసర్వేర్ డిప్యూటీ తహశీల్దార్ రవికుమార్ వర్షం కురుస్తున్న నేపథ్యంలో మండలంలోని వివిధగ్రామాలలో పర్యటించి ప్రజలను అప్రమత్తం చేశారు. కృష్ణాపరివాహక ప్రాంత ప్రజలు, లోతట్టు ప్రాంతాల్లో నివాసం వుంటున్నవారు ముందు జాగ్రత్తగా అప్రమత్తంగా వుండాలనీ చూసించడం జరిగింది.మట్టిమిద్దెలలో నివాసం వుండరాదనీ మీకు ఏలాంటి వసతి లేకున్నాప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామనీ ఎట్టిపరిస్థితిలో దెంతెలు ఏమైనా దెబ్బతిన్న మట్టిమిద్దెలలో నివాసం వుండరాదనీ సూచించారు. ముందు జాగ్రత్తగా పక్కన నివాసం వుండటంతో మట్టిమిద్దెలు వర్షానికి పొటుకు పెట్టడంతోపాటు దెంతెలు పుచ్చుపట్టినందున విరిగి పోవడంతో మండలంలోని వివిధగ్రామాలలోమిద్దెలు పాక్షికంగా కూలిపోయాయి.ఈ సంఘటనలో ఎవ్వరికూడా ఏలాంటి ప్రమాదం జరగకపోవడం గమనార్హం.కొందరి ఇల్లుమాత్రం దెంతెపొటుకు పెట్టడంతో ఇబ్బందులకు గురవుతున్నామనీ విచారం వ్యక్తం చేస్తున్నారు.మండలంలోని నెహ్రూనగర్ లోని వీరాపురం వీదిలో మట్టిమిద్దెలో నివాసం వుంటున్న గనిమియ్యా అనే వృద్దదంపతులు ఆదివారం వర్షం పడటంతో వారి కుమారుల ఇంటికి వెళ్లారు. వారునివాసం వుంటున్న మిద్దెకూలిపడటంతోఅందులో జీవనం కోసం పెట్టుకున్న కారం జిన్ను, చిరుదాన్యాలు పట్టె మిషన్ , చికెన్ సెంటర్ ఎలక్ట్రానిక్ మిషన్ కాటా మొదలగు సామాగ్రి వుందనీ, దాదాపు రెండు లక్షల ఆస్తినష్టంవాటిల్లిందనీ బాదితుడు తమకు ఆర్థికసహాయం చేసి అదుకోవాలనీ బాధితుడు కోరుతున్నారు.

## మార్కెట్‌యార్డును తనిఖీ చేసి కడప జెడి

పత్తికొండ,సెప్టెంబరు 2,ప్రభాతవార్త

పత్తికొండ మార్కెట్‌యార్డును కడప జెడి రామాంజనేయులు సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కడప జెడి రామాంజనేయులు మాట్లాడుతూ పత్తికొండ మార్కెట్‌యార్డులో ప్లాట్‌ఫారం సౌకర్యాల కోసం,రైతులను టమోటా,గిట్టుబాటు ధర కోసం మార్కెట్‌యార్డును పరిశీలించినట్లు తెలిపారు. పశువుల సంతలో ప్రతి రైతు నుండి పశువులు,మేకలు,గొర్రెల రశీదులను పరిశీలించారు. అనంతరం ప్లాట్‌ఫారం మీద శుభ్రత లేనందు వలన సంబంధిత అధికారులను ప్రశ్నించారు. వేస్టేజ్ చెత్తను ఎక్కడబడితే అక్కడ వేస్తున్నారని చెత్తను ఎక్కడబడితే అక్కడ వేయకుండ,దుర్వాసన రాకుండ చూడాలని సిబ్బందికి తెలియజేశారు. మార్కెటింగ్‌గా అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తామని తెలిపారు. యార్డులో ప్లాట్‌ఫారంల రిటెండర్ ప్రభుత్వం చేంజ్ అయినందుకు రీటెండర్లను పిలుస్తామన్నారు. ఈ కార్యక్రమం లో యార్డు కార్యదర్శి రామదుర్గం కార్టెస్,సూపర్‌వైజర్ బీసన్న,యార్డు సిబ్బంది తదితరులున్నారు.

## ఘనంగా వైఎస్సార్ వర్ధంతి

**దేవనకొండ,సెప్టెంబరు 2,ప్రభాతవార్త :** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతి వేడుకలను సోమవారం దేవనకొండలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ నందు మండల వైసిపి నాయకులు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుని రాజశేఖర్‌రెడ్డి రచ్చబండ కార్యక్రమానికి వెళుతూ మన జిల్లాలోనే మరణించడం బాధాకరమన్నారు. భౌతికంగా ఆయన లేకపోయినా ఆయన ఎల్లప్పుడు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆయన ప్రవేశపెట్టిన పథకాలు 108,104పేదప్రజలకు ఆరోగ్యశ్రీ పథకం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్,పింఛన్లు,జలయజ్ఞం పథకంతో అనేక ప్రాజెక్టులు కట్టి రాయలసీమ జీవనాడి అయిన హంద్రీనీవా ప్రాజెక్టులను కాలువలు తవ్వించి రాయలసీమను సస్యశ్యామలంగా చేశాడన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి సోదరుడు వెంకటేష్,జడ్‌పిటిసి సభ్యులు కిట్టు,ఎంపిపి భర్త లుముంబా,కన్వినర్ తపాల శ్రీనివాసులు,మండల నాయకులు కప్పట్రాళ్ల దివాకర్‌నాయుడు,ప్రభాకర్‌రెడ్డి, తెర్నేకల్ సర్పంచ్ అరుణ్‌కుమార్,నిజాల్‌రెడ్డి,ప్రేమనాథ్‌రెడ్డి,రాజారెడ్డి,నారాయణరెడ్డి, సోమిరెడ్డి,ఎల్‌కె శ్రీను,చంద్రన్న,ఆనంద్ తదితరులున్నారు.

## నష్టపోయిన రైతులకు పరిహారం అందించేందుకు జాబిత తయారు చేస్తాం

జిల్లా వ్యవసాయశాఖ అధికారి మురళికృష్ణ

**ఆత్మకూరు,సెప్టెంబర్02,ప్రభాతవార్త:** ఖరీఫ్ సిజన్‌లో సాగు చేసిన రైతన్నల మొక్కజోన్న పంటకు గత మూడు రోజుల నుంచి వర్షాలు రావడంతో నష్టపోయిన రైతులకు పరిహారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి త్వరలోనే జాబితా తయారు చేసే విదంగా వ్యవసాయశాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని నంద్యాల జిల్లా వ్యవసాయశాఖ అధికారి మురళికృష్ణ, ఆత్మకూరు వ్యవసాయశాఖ డివిజన్ అధికారి ఆంజనేయ, మండల వ్యవసాయశాఖ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డిలు తెలిపారు. సోమవారం మండల పరిధిలోని వడ్లరామాపురం, కరివేన, కొత్తరామాపురం, నల్లకాల్వ గ్రామీణ ప్రాంతాలలో మొక్కజోన్న పంటలను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీటమునిగిన మొక్కజోన్న పంటలో నీటిని బయటికి తొలగించే విదంగారైతులు చొరవ తీసుకోవాలని అన్నారు. ఎకరాకు 25కేజిలు యురియా, మరో 25కేజిల పోటాష్ మందులను వేయాలని గుర్తు చేశారు. నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలంటే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే విదంగా వ్యవసాయశాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఏఆర్ఎస్ శాస్త్రవేత్తలు డాక్టర్ రాధాకుమారి, ప్రధాన శాస్త్రవేత్త బాలాజినాయక్, సీనియర్ శాస్త్రవేత్త మోహన్, రవిప్రకాష్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాలను అభివృద్ధి చేసిన మహనేతకు ఘన నివాళ్లులు

బుడ్డా శేషారెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**ఆత్మకూరు,సెప్టెంబర్02,ప్రభాతవార్త:** బడుగు, బలహీన వర్గాలను అభివృద్ది చేసే నేటికి ప్రజలో చరగని రాజకీయ ముద్ర వేసుకున్న మహనేతకు 15వ వర్దంతి సందర్భంగా సోమవారం మండల పరిధిలోని వెస్సార్ స్మృతి వనంలో మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీశైలం నియోజకవర్గం సీనియర్ నాయకులు బుడ్డా రాజశేషారెడ్డి ఆధ్వర ్యంలో స్మృతి వనంలో పనిచేసే సిబ్బందికి అన్నదానం చేపట్టారు. వైసిపి సీనియర్ నాయకులు గోకారి మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ సేవలను ప్రజలకు అందించే విదంగా ముందుకు వెళ్లిన ఘనత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డికే దక్కిందని వివరించారు. తెలుగు రాష్ట్రాలలో ఎన్నో అభివృద్ది కార్యక్రమాలు చేసి ప్రజల గుండెలో చరగని ముద్ర వేసుకున్న డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని కోనియడారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు శివనాగిరెడ్డి, శివన్నగౌడ్, ఎల్లప్ప, స్మృతి వనం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

గోనెగండ్ల సెప్టెంబరు 2 ప్రభాతవార్త

మండల కేంద్రమైన గోనెగండ్లలో సోమవారం జనసేన పార్టీ అధినేత ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ 53వ పుట్టినరోజు వేడుకలు కూటమీ నాయకులు ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇన్‌చార్జి రేఖగౌడ్,మేజర్ సర్పంచ్ హైమావతి,షేక్షావలి,గానుగ భాషా ఘనంగా జరుపుకున్నారు.ప్రథమిక పాఠశాల యందు మొక్కలు నాటారు.అనంతరం పంచాయతీ కారాల్యయం దగ్గర కేక్ కట్ చేసి బాణా సంచా పేల్చి సంభారాలు చేసుకున్నారు.జనసేన ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జి రేఖగౌడ్ ఆధ్వర్యంలో గోనెగండ్లలో రక్తదానం శిభిరం ఏర్పాటు చేశారు.పవన్ కళ్యాణ్ అభిమానులు రక్త దానం చేశారు. పేదల కోసం నిర్మించిన పార్టీ జనసేన పార్టీ అని వారు అన్నారు.ఈకార్యక్రమంలో కూటమీ నాయకులు అక్బర్‌బాషా,మద్ది (జాని),మునిస్వామిగౌడ్,మాలిక్,ఖాసీంసాహెబ్,గౌస్,కాజా తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జన స్థలాన్ని పరిశీలించిన కమిటీ సభ్యులు

**నందికొట్కూరు,సెప్టెంబర్ 2,ప్రభాతవార్త:** వినాయక ఉత్సవాల అనంతరం నిమజ్జనం చేసే ప్రాంతమైన జూపాడుబంగ్లా కె.సి.కెనాల్ వద్ద నిమజ్జన స్థలాన్ని ఉత్సవ కమిటీ సభ్యులు సోమవారం పరిశీలించారు. అనంతరం జూపాడుబంగ్లా పోలీసు స్టేషన్‌లో ఎస్సై లక్ష్మీనారాయణను మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువతో సన్మానించారు ఈ కార్యక్రమంలో బి. శ్రీధర్, శ్రీకాంత్, భానుప్రకాష్‌రెడ్డి, దేశెట్టి శ్రీను, వెంకట్ పాల్గొన్నారు.

## చిరస్మరణీయుడు దివంగతనేత వైఎస్ రాజశేఖరెడ్డి

- జెడ్పీటిసి పుల్యాల దివ్య

**పగిద్యాల, సెప్టెంబరు 2,ప్రభాతవార్త :** చిరస్మరణీయుడు దివంగతనేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరెడ్డి అనీ జెడ్పీటిసి పుల్యాల దివ్య, మాజీ జెడ్పీటీసి పుల్యాల నాగిరెడ్డి అన్నారు. డాక్టర్ వైఎస్ రాజశేఖరెడ్డి 15వ వర్థంతి సందర ్భగా సోమవారం మండలకేంద్రమైన పగిద్యాల బస్టాండులో ఉన్న వైఎస్ రాజశేఖరెడ్డి విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళ్ళుఅర్పించారు. వైఎస్ఆర్ అన్నివర్గాల ప్రజలకు చేసిన సేవలను ప్రజలు మరిచిపోలేదనీ వారి గుండెల్లో నిలిచిపోయిన జననేత వైఎస్ రాజశేఖరెడ్డి అనీ ఆయన సేవలను జెడ్పీటిసి పుల్యాల దివ్య, మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి సర్పంచ్ పెరుమాల శేషన్న కనియాడారు. వైఎస్ఆర్‌నాయకులు నాగశేనారెడ్డి, వీరారెడ్డి, జి.మద్దిలేటిరెడ్డి, మధు,శేషన్న, వార్డు వెంబరు సాంబ,వీరారెడ్డి, పాలమర్రి శేషన్న, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో సైతం పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు

ఆదోని రూరల్,సెప్టెంబరు 2,ప్రభాతవార్త

డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు నియోజకవర్గంలోని ఆయా గ్రామల్లో ఘనంగా నిర్వహించారు. సోమవారం పెద్దతుంబళం గ్రామంలో ఏర్పాటు చేసిన జనసేన పార్టీ కార్యాలయాన్ని జనసేన ఇంచార్జ్ మల్లప్ప ప్రారంభించారు. ముందుగా ఆలయంలో పూజలు నిర్వహించి పవన్‌కళ్యాణ్ అక్షరాలతో ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా మల్లప్ప మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను తూచ తప్పకుండ నెరవేర్చడానికి కూటమి ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. త్వరలో ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి,కూటమి నాయకులు అన్ని గ్రామాల్లో పర్యటిస్తారని,ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడం జరుగుతుందన్నారు. చెట్ల కింద,గుడి కట్టల మీద ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే కాక నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేయడం జరుగుతుందన్నారు. అలాగే ఇస్వి,విరుపాపురం గ్రామాల్లో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలకు మల్లప్ప హాజరయ్యారు. అదేవిధంగా పట్టణంలో ఇంటర్‌నేషనల్ ఫంక్షన్‌హాలులో కర్నూలు కిమ్స్ ఆసుపత్రి వారిచే ఉచిత గుండె,కిడ్నీ,బిపి,కంటి పరీక్షలు మొదలైన వాటిపై శిబిరం ఏర్పాటు చేయగా భారీగా ప్రజలు విచ్చేసి సద్వినియోగం చేసుకున్నారు. 35మంది దాకా రక్తదానం చేశారు. సీనియర్ అభిమాని రమణ 85వ సారి రక్తదానం చేయగా మరో అభిమాని రాజేష్ 55వ సారి రక్తదానం చేశారు. అనంతరం పట్టణ ఆల్ ఫ్యాన్స్ అధ్యక్షులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు ఖాదర్,టిడిపి నాయకులు మౌలాలి,రేణువర్మ,హరి,చంద్రశేకర్,వెంకటరాముడు, తిరుమలరెడ్డి, వీరేంద్ర,శ్యామ్,ఉరుకుందు,వీరేష్,ఖాదర్‌భాష,హుసేనప్ప,మౌల,ఈరన్న,ఆనంద్,హాజరత్,బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## రాగి తీగల దొంగ అరెస్టు

**నంద్యాల,సెప్టెంబర్ 2,ప్రభాతవార్త:** నంద్యాల తాలుకా పోలీసు స్టేషన్ పరిధిలో రాగి తీగల దొంగతనానికి పాల్పడిన శిరివాటి గోవిందును అరెస్టు చేసినట్లుగా సి.ఐ.అస్రార్‌బాష తెలిపారు. సోమవారం ముద్దాయిని అరెస్టు చేసి అతని నుండి రూ. 50 వేలు విలువ గల రాగి తీగలను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు పంపడం జరిగిందని సి.ఐ. తెలిపారు. ఎస్సై గంగయ్య పాల్గొన్నారు.

## పగిడ్యాలోని ఎస్సీబాలుర సంక్షేమవసతిగృహం తనిఖీ చేసిన మండల అధికారులు

**పగిద్యాల, సెప్టెంబరు 2,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పగిద్యాలలోని ఎస్సీబారుల సంక్షేమ వసతిగృహాన్ని ఎంపిడిఓ బివి.రమణ, ఎంఈఓ-2 యర్రం మురళీమోహన్‌రెడ్డి, మండల ఎఈ వెంకటేశ్వర్లు సోమవారం తనిఖీ చేశారు. వసతిగృహం పరిసరాలను, గదులను, ఆర్‌ఓప్లాంట్‌ను, వంటగది, స్టోర్‌రూము,నిశితంగా పరిశీలించారు. వసతిగహంలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారనీ సంక్షేమ అధికారి విజయబాబును ఎంపిడిఓ, ఎంఈఓ అడుగాప్రస్తుతం 52మంది ఉన్నారనీ సమాధానం ఇచ్చారు. ఆర్‌ఓ ప్లాంట్ పనిచేయడంలేదనీ, విద్యుత్ సంబంధించిన వైరింగ్, స్విచ్‌బోర్డులు సరిగాలేవనీ, తగ్గులో ఉన్నందున బాతురూములకు వెళ్లేందుకు విద్యార్థులు ఇబ ్బందులకు గురవుతున్నారనీ, వసతిగృహం భవనం కొన్నిచోట్లవర్షాకాలంలో పెటుకు పెడుతుందనీ దీంతో విద్యార్థులు అసౌకర్యానికి గురవుతున్నారనీ అధికారుల దష్టికి వసతిగృహసంక్షేమ అదికారి విజయబాబుతెచ్చారు. వసతిగహంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ఎస్టిమేషన్ వేయమనీ మండల ఏఈ వెంకటేశ్వర్లుకు ఎంపిడిఓ వెంకటరమణ సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

**కస్తూర్బా బాలికల విద్యాలయంలో మధ్యాహ్నం భోజనం తనిఖీ చేసిన ఎంపిడిఓ :**

మండలకేంద్రమైన పగిద్యాలలోని కస్తూరా బాలికల విద్యాలయంలో సోమవారం ఎంపిడిఓ బివి.రమణ, ఎంఈఓ -2, యర్రం మురళీమోహన్‌రెడ్డి, మండల ఏఈ వెంకటేశ్వర్లు ధ్యాహ్నాభోజనం తనిఖీ చేశారు. విద్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. విద్యార్థినీలను వసతులు బాగున్నాయాఅనీ అడిగితెలుసుకున్నారు. మెను ప్రకారం భోజనవసతి కల్పిస్తున్నారాలేదా ఈరోజు మెను పాటించారాలనీ ప్రిన్సిపాల్ ఉషను అడిగి తెలుసుకున్నారు. ఎంపిడిఓ, ఎంఈఓ -2, మండల జెఈ మధ్యాహ్నాంభోజనం విద్యార్థినీలతో కలి భోజనరం చేసిన అధికారులు సంతృప్తిని వ్యక్తం చేశారు.

## మరుపురాని మహానేత డా.రాజశేఖర్‌రెడ్డి..

-పేదల గుండెల్లో చెరగని ముద్ర రాజశేఖర్‌ది.. -వైయస్సార్ 15వ వర్థంతి నీరాజనాలు..

కోసిగి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త

తెలుగు ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న మహానేత డా.వైఎస్ రాజశేఖర్ అని ముఖ్యంగా సంక్షేమం, అభివృద్ధి అనే పదాలు వింటేనే దివంగత మహనీయుడు వైయస్. రాజశేఖర్‌రెడ్డి గుర్తుకు వస్తారని ఎంపీపీ లవకుశఈరన్న అన్నారు..వైయస్.రాజశేఖర్‌రెడ్డి 15వ వర్థంతి సందర్భంగా సోమవారం కోసిగిలోని వైయస్ విగ్రహం వద్ద వైఎస్సార్‌సీపీనాయకులు నాడిగేని నరసింహులు, నాగరాజు, కాల్వ లక్ష్మయ్య, బుల్లి నరసింహులుల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించి ఆయనకు ఘనంగా నివాళ్లలర్పించారు...ఆయన మృతి చెందిన రాజశేఖర్‌రెడ్డి పేదల గుండెల్లో కొలువై ఉన్నాడని తెలియజేస్తు ముందుగా రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం, జలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళ్లలర్పించారు.. విగ్రహం ముందు దీపారాధన చేసారు..అంతకు ముందుగా పక్కనే ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహానికి, మరోపక్కనే ఉన్న వాల్మీకి మహర్షివిగ్రహానికి పూజలు చేసి పూలమాలలు వేసిన తరువాత దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి ప్రత్యేక అభిషేకాలుచేసారు.. అనంతరం వారు మాట్లాడుతూ పరిపాలనలో కొత్త ఒరవడిని సృష్టించి పేదల పాలిటి పెన్నిధిగా, పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా పరిశ్రమలు స్థాపించేందుకు కృషి చేసిన వైయస్.రాజశేఖర్‌రెడ్డి చిరస్మరణీయుడని కొనియాడారు.. ముఖ్యంగా నిరుపేదలకు కావాల్సిన కనీసపు అవసరాలైన గూడు, బట్ట, తిండి లాంటివి కోసం ఆయన అహర్నిశలు కృషి చేసి వాటిని నిరుపేదలకు అందించాడన్నారు. వికలాంగుల, వితంతువుల, ముదుసలి వారికి సామాజిక పింఛన్‌లను అందించి వారిని ఆదుకున్న ఘనత రాజశేఖర్‌రెడ్డిదేనన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బండ్ల గోవింద్, నూర్‌అహ్మద్, శివారెడ్డి, గూటి, ఆంజినేయులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు..

## క్రీడా పోటీల్లో కర్నూలు జిల్లా ఛాంపియన్‌షిప్ కైవసం..

:-డి.బెళగల్‌లో ముగిసిన రాష్ట్రస్థాయి ల్యాక్రోస్ క్రీడా పోటీలు..

:-విజేతలకు పతకాలు అందజేసిన లాక్రోస్ క్రీడల రాష్ట్ర అసోషియేషన్..

డి.బెళగల్(కోసిగి), సెప్టెంబరు 1, ప్రభాతవార్త :

రాష్ట్రస్థాయి ల్యాక్రోస్ క్రీడా పోటీలు కోసిగి మండలం డి.బెళగల్ హైస్కూల్ మైదానంలో జరిగిన రాష్ట్ర పోటీలలో కర్నూలు జిల్లా టీమ్‌ఛాంపియన్ షిప్‌ను కైవసం చేసుకున్నట్లు అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మునికృష్ణయ్య తెలిపారు.. గత రెండు రోజులుగాడి.బెళగల్ గ్రామంలో జరుగుతున్న అండర్-17 ల్యాక్రోస్ క్రీడా పోటీలు సోమవారంతో ముగిసాయి..గ్రామానికి చెందిన విజేతయూత్ సభ్యుల సహకారంతో పాఠశాల పీఈటి శివ ఈ క్రీడలను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.. కాగా రెండురోజుల పాటుజరిగిన ఈ ల్యాక్రోస్ క్రీడా పోటీలలో రాష్ట్రంలోని నలుమూలల నుండి క్రీడాకారులు డి.బెళగల్ గ్రామానికి వచ్చారు..ఎంతో ఉత్కంఠతోజరిగిన ఈ ల్యాక్రోస్ క్రీడా పోటీలలో కర్నూలు జిల్లా జట్టు ఛాంపియన్ షిప్‌ను కైవసం చేసుకోగా, ప్రకాశం జిల్లా రన్నర్‌గా,శ్రీకాకుళం జిల్లా తృతీయ స్థానంలో నిలిచినట్లు నిర్వహకులు తెలిపారు..ఇక ఈ క్రీడలలో గెలుపొందిన వారికి అసోసియేషన్ తరుపునపతకాలను, షీల్డ్‌లను, సర్టిఫికెట్లను అందజేసారు..ఈ క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభను కనపరిచిన జట్లను జాతీయ స్థాయిలో జరిగేల్యాక్రోస్ క్రీడా పోటీలకు ప్రభుత్వం తరుపున పంపడం జరుగుతుందని తెలిపారు..అనంతరం పాఠశాల పీఈటి శివను నిర్వహకులుఘనంగా సన్మానించారు.. అలాగే ఛాంపియన్ షిప్‌ను కైవసం చేసుకున్న విజేతలకు కూడా సన్మానం జరిగింది.. ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ తరుపున రామయ్య, విజేత యూత్ అసోషియేషన్ అధ్యక్షులు నాగరాజు, గౌరవ సలహాదారులు సాల్మన్, గ్రామ ఉపసర్పంచ్ పాదురంగ, గ్రామపెద్దలు ప్రభాకర్‌రెడ్డి, యూత్ సభ్యులు ఉసేని, రాజశేఖర్‌రెడ్డి, మల్లికార్జున, నాగలింగ, రాయుడు, భీమసీతారాముడు, బసవలింగప్ప, అన్ని జిల్లాల కోచ్‌లు, పీడీలు, పీఈటీలు, తదితరులు పాల్గొనా న్నరు..

## ఎంపి చంద్రశేఖర్ ఆజాద్ రావణ్‌కు అండగా నిలవాలి..!

**ఆదోని అర్బన్,సెప్టెంబరు 2,ప్రభాతవార్త :** ఎస్‌సి వర్గీకరణను వ్యతిరేకిస్తున్న ఎంపి చంద్రశేఖర్ ఆజాద్ రావణ్‌కు ప్రతిఒక్కరు అండగా నిలవాలని మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జైభీమ్ సాయిరాం, జిల్లా అధ్యక్షులు మహానందిలు అన్నారు. సోమవారం పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో వర్గీకరణకు వ్యతిరేకంగా మాలమహానాడు జేఏసి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఉమ్మడి ఏపిలో వర్గీకరణకు వ్యతిరేకంగా ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద ఈ నెల 11న జరగబోవు కార్యక్రమంలో రాష్ట్రం నుండి మాలమహానాడు నాయకులు,కార్యకర్తలు, మాలలు ప్రతిఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. దేశంలో ఎస్‌సిలు ఒక్కటే నరేంద్రమోడీ,చంద్రబాబులు వర్గీకరించాలని పట్టుబట్టి సుప్రీం కోర్టు నుండి ఆగస్టు 1న జడ్జిమెంట్ ఏ రాష్ట్రంలో వారు వర్గీకరించుకోవచ్చని తీర్పు ఇవ్వడం 1/6 వర్గీకరణకు మద్దతిస్తున్న నరేంద్రమోడీ, చంద్రబాబు ఓట్ల రాజకీయం చేస్తున్నారన్నారు. కావున ఎస్‌సి,ఎస్‌టి దళిత సోదరులందరు 11న జంతర్‌మంతర్ వద్ద జరగబోవు ర్యాలీ దీక్షలో నాయకులందరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు గద్దం నాగేంద్ర,కుమారస్వామి,కేశవ మాస్టర్,నరసప్ప, మధుబాబు,మల్లికార్జున, నరేష్‌కుమార్, యూత్ ప్రెసిడెంట్ జగదీష్,చంద్రశేఖర్, వీరేష్, నాగరాజ్,జట్టప్ప,భరత్,నల్లారెడ్డి,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

### - గణేష్ ఉత్సవ కమిటీ వారితో సమీక్ష నిర్వహించిన సీఐ కృష్ణయ్య యాదవ్

**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్2, ప్రభాతవార్త:** గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణలో శాంతియుతంగా జరుపుకోవాలని బనగానపల్లె అర్బన్ సీఐ కృష్ణయ్య యాదవ్ పేర్కొన్నారు. సోమవారం బనగానపల్లె పట్టణంతోపాటు మండల కేంద్ర గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మల్లారెడ్డి, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరు శీనయ్య, టీచర్ నాగరాజు, సీనియర్ న్యాయవాది నాగేంద్రారెడ్డిలు సీఐ కృష్ణయ్య యాదవ్‌ను కలిసి గణేష్ ఉత్సవాల ప్రక్రియను వివరించి అలాగే నిమజ్జనంకు సంబంధించిన ఏర్పాట్ల పై సమీక్షించారు. అనంతరం టంగుటూరు శీనయ్య ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు సీఐకి ఆహ్వానపత్రికను అందజేశారు. ఈ సందర్భంగా టంగుటూరు శీనయ్య మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను పట్టణ ప్రజలతోపాటు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. ఎలాంటి గొడవలకు పాల్పడకూడదని



అట్టి వారి పై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటారన్నారు. కావునా ప్రజలందరూ వారి వారి మండపాల నిర్వాహకులకు సహకరించి పండుగను ఎంతో ఆనందదాయకంగా జరుపుకోవాలని కోరారు.కాసుల జంగంశెట్టి, కోడి నాగేష్‌బాబు, యాగంటిపల్లె నాగేశ్వరరెడ్డి,బలరాముడు యాదవ్, మనోహర్, ప్రతాప్, వంకదార ప్రసాద్, బింగిమల్ల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# పాములపాడులో రామకృష్ణ వర్ధంతి

**పాములపాడు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** పాములపాడులోని సిపిఎం పార్టీ కార్యాలయంలో సోమవారం ఏపీ రైతు సంఘం అధ్యక్షులు రామకృష్ణ వర్ధంతిని సిపిఎం పార్టీ నాయకులు నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఎం నాయకులు రామేశ్వర్‌రావు, వెంకటేశ్వర్‌రావు, స్వామన్నలు మాట్లాడుతూ రామకృష్ణ రైతన్న సమస్యలపై అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు రైతుల హక్కుల కోసం ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలు ఎన్నో చెపట్టారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు బాలయ్య, యేసేపు, రంగస్వామి, రామకృష్ణ, సేవా భారతి సంస్థ అధ్యక్షులు షర్పిద్దిన్ అలీలు పాల్గొన్నారు.

# నష్ట నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి..

### - సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె నాగరాజు

**ఆదోని అర్బన్,సెప్టెంబరు 2,ప్రభాతవార్త**

రాష్ట్రంలో గత మూడురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు,వరదల వలన వేలాది గ్రామాలు జలదిగ్బంధానికి గురయ్యాయని వెంటనే ప్రభుత్వం నష్ట నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె నాగరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 24గంటల్లోనే 28.5సెంటీమీటర్ల సగటు వర్షపాతం నమోదైందన్నారు. ఇప్పటివరకు అందిన ప్రాథమిక సమాచారం ప్రకారం 15మంది వరదల్లో చిక్కుకుని మృతిచెందారన్నారు. అనేకమంది గల్లంతయ్యారన్నారు. వారి ఆచూకీ ఇంకా తెలియరావడం లేదన్నారు. రోడ్లు,రైల్వే లైన్లు ధ్వంసమై రవాణా వ్యవస్థ స్థంబించిపోయిందన్నారు. రైళ్లు,బస్సులు ఎక్కడికక్కడ ఆగిపోవడంతో ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా చెరువులు తెగిపోయి వేలాది ఎకరాల పంట భూములు కోతకు గురవ్వడంతో పాటు పొలాల్లో ఇసుక మేటలు పెట్టి సేద్యానికి పనికి రాకుండ పోయాయన్నారు. ప్రధానంగా గుంటూరు,బాపట్ల,ప్రకాశం,విజయవాడ,కృష్ణజిల్లా,ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా లాంటి జిల్లాల్లో భారీగా పంట నష్టం సంభవించిందన్నారు. మరో రెండుమూడు రోజులు భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రజానీకం తీవ్రంగా ఆందోళన చెందుతుందన్నారు. ఈ వర్షభీభత్సం వలన వ్యవసాయ రంగం కుదేలైందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దీనిని ప్రకృతి విపత్తుగా పరిగణించి యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో భారీ పంట నష్టం సంభవించిందని పంటనష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25వేలు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నీట మునిగిన ప్రాంతాలకు తిండి,బట్టలు,సురక్షితమైన ప్రాంతాలకు చేర్చడం కోసం కృషి చేయాలని,ఆర్థికంగా ఆదుకుని సహాయం అందచేసి మానవత్వం చాటుకోవాలని ఆయన కోరారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం

**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** కర్నూలు పట్టణం యూపిహెచ్‌సి జోహరాపురం-2 పరిధిలోని కమ్మవీధిలో సీజనల్ వ్యాధులపై డిఈఎంఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా వర్షాలు పుడుతున్న నేపథ్యంలో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలు సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, చికూన్ గున్యా, టైఫాయిడ్, అతిసారా పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ప్రస్తుత కాలంలో నీరు కలుషితం కావడం వల్ల ప్రజలు వాంతులు, విరేచనాలతో అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. నీరు కాచి చల్లార్చి వడబోసి త్రాగాలని మరియు భోజనానికి ముందు, భోజనం ముందు, మలవిసర్జన తరువాత చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలని తెలిపారు. మీకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా దగ్గరలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి వెళ్లి పరీక్షలు చేయించుకోని చికిత్సలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటి డిఈఎంఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఆరోగ్య విద్య బోధకురాలు పద్మావతి, ఆరోగ్యకార్యకర్తలు విద్యావతి, పుల్లమ్మ, ఉమా ఆశా కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

# పేదల గుండె చప్పుడు రాజశేఖరరెడ్డి

**కోవెలకుంట్ల, సెప్టెంబరు 2,ప్రభాతవార్త :** పేదల కోసం నిరంతరము శ్రమించి వారి కోసం తన ప్రాణాలనుసైతము పనంగా పెట్టిన వారి గుండె చప్పుడుగా వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మాహానేత డాక్టరు వైయస్‌రాజశేఖరెడ్డిని మండల వైసిపి నాయకులు భీమిరెడ్డి ప్రతాపరెడ్డి, చిక్కేపల్లి ప్రసాదరెడ్డి,సౌదరదిన్నె సర్పంచు మధుసూదనరెడ్డి అమడాల బాస్కరరెడ్డి జోరాశి రాంమోహన్‌రెడ్డిలు అన్నారు. డాక్టరు వైయస్ రాజశేఖరెడ్డి 15వర్ధింతిని పురసరించుకుని స్థానిక పవన్ ఏజెన్సీ వద్ద ఉన్న వైయస్‌అర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. వారు మాట్లాడుతూ రాజన్న చేపట్టిన సంక్షేమ పలాలు నేటికి ప్రజలకు అందుతున్నాయని అయన చేపట్టిన 104. 108 అరోగ్యశ్రీ క్యార్యక్రమాల ఉ పేద వాడిని ఖరీదైన వైద్యము అందించాయని వారికి గుండెలు అగకుండా చేసి అయన అమరుడైనాడని వారు అన్నారు.



# ఘనంగా డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ జన్మది వేడుకలు

### -మొక్కలు నాటిన జనసేన నాయకులు

**అవుకు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** అవుకు పట్టణంలోని సామాజిక ఆరోగ్యకేంద్రం నందు సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా మండల జనసేన పార్టీ నాయకులు అజిత్‌రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. ఈసందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు మరియు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పార్టీ పెట్టి ఐదు సంవత్సరాల తరువాత 2024 అసెంబ్లీ ఎన్నికలకు ముందు పవన్ కళ్యాణ్ తీసుకున్న రాజకీయ వ్యూహాలు అన్యూహమైనవని తాను తగ్గినా పార్టీ గెలవాలనే సంకల్పంతో పొత్తు వైపు అడుగులు వేశారని వారు తెలిపారు. కొన్ని సార్లు రావడం అలస్యం కావచ్చు రావడం పక్కా. ఒకప్పుడు రెండుచోట్ల ఓడిపోయిన నాయకుడు పార్టీ పెట్టి ఐదారేళ్ళ క్యాడర్ బలంగా లేదని ప్రత్యర్థుల విమర్శలకు వెనకడుగు వేయక తనపై వచ్చిన అపనిందలను భరిస్తు 2024 అసెంబ్లీ ఎన్నికల్లో తాను తగ్గినా పార్టీ గెలవాలన్న సంకల్పంతో అడుగులు వేశారని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు ఎవి ప్రసాద్, ఎంసి రాము, అల్లు చిన్న, మండల ఎంపీడిఓ మల్లికార్జునరెడ్డి, ఈఓ అశ్వన్‌కుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ కరిముల్లా, మరియు జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# వై.యస్.రాజశేఖర్‌రెడ్డికి ఘన నివాళీలు

**నందికొట్కూరు,సెప్టెంబర్ 2,ప్రభాతవార్త:** ఉమ్మడి రాష్ట్ర స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వై.యస్.రాజశేఖరెడ్డి 15వ వర్ధంతి సంధర్భంగా వైకాపా నాయకులు ఘనంగా నివాళీలు అర్పించారు. సోమవారం వై.యస్.ఆర్.పార్టీ సీనియర్ నాయకులు ఎక్కలదేవి చంద్రమౌళీ వై.యస్.ఆర్.విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమ పథకాలు అంధించి అందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన మహానేత వై.యస్.ఆర్. అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైకాపా పట్టణ అధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి,కౌన్సిలర్ నాయబ్,చింతా విజ్జి,జగన్‌రఫి, లక్ష్మిరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, సత్యంరెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్‌కు పేదల హృదయాల్లో సుస్థిర స్థానం

**పెద్దకడుబూరు,సెప్టెంబరు 2,ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ స్వర్గీయ వైయస్ రాజశేఖర్‌రెడ్డి రెండు తెలుగు రాష్ట్రాల్లో పేదల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నాడని ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరువలేమని వైసిపి మండల కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి,చంద్రశేఖర్‌రెడ్డిలు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులో వైఎస్సార్ 15వ వర్ధంతి వేడుకలు వైసిపి ముఖ్య నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జోహార్ వైఎస్సార్ అంటూ నినాదాలు చేశారు. అలాగే మండలంలో బసలదొడ్డి, బాపులదొడ్డి, గవిగట్టు,పీకలబెట్ట,కంబలదిన్నె,జాలవాడి, దొడ్డిమేకల,మేకడోన,నౌలకల్,హెచ్ మురవని తదితర గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఉమ్మడి రాష్ట్రానికి రెండుసార్లు ముఖ్యమంత్రిగా పదవీ భాద్యతలు చేపట్టి ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు రచ్చబండలో పాల్గొనే క్రమంలో హెలికాప్టర్ ప్రమాదంలో మృతిచెందడం ప్రతిఒక్కరిని కలిచి వేసిందని ఆయన ప్రజలకు దూరమై 15ఏళ్లు పూర్తయినా ఆయన చేసిన సేవలు ఇప్పటికీ పేదప్రజల కళ్ల ముందే కనబడుతున్నాయన్నారు. ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ,ఉచిత విద్యుత్,ఇందిరమ్మ గృహాలు తదితర పథకాలు పేదల హృదయాల్లో సుస్థిరంగా నిలిచిపోయాయని కొనియాడారు. ఆయన ఆశల కోసం ఆయన తనయుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని ఆయనకు అండగా ఉంటూ వైఎస్సార్ ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రవిచంద్రరెడ్డి,గజేంద్రరెడ్డి,చంద్రశేఖర్ ఆచారి,రామాంజనేయులు, ముక్కరన్న,పూజారి ఈరన్న,గూడుభాషా,అర్లప్ప,ఏసన్న, ఇసాక్,బార్సప్, అనిల్, జగతప్ప,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు

**తుగ్గలి,సెప్టెంబరు 2,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన తుగ్గలిలో దివంగత మహానేత డాక్టర్ వైఎస్సార్ వర్ధంతి వేడుకలు వైసిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా వారు డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల గుండెల్లో ఎప్పుడు చిరస్థాయిగా ఉండిపోయే వ్యక్తి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని,తెలుగుజాతి ఉన్నంతకాలం చరిత్రలో రాజశేఖర్‌రెడ్డి నిలిచిపోతారని దేశంలో సంక్షేమ విప్లవం తీసుకొచ్చిన వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఎర్రనాగప్ప, ఉప్పర్లపల్లి సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి,సర్పంచ్ మనీంద్ర,తుగ్గలి శ్రీనివాస్‌రెడ్డి,రాతన మోహన్‌రెడ్డి,ఎర్రగుడి రామచంద్రారెడ్డి,తుగ్గలి మోహన్‌రెడ్డి,శేఖర్‌రెడ్డి,నాగభూషణంరెడ్డి,అట్ల గోపాల్‌రెడ్డి,శభాష్‌పురం రాఘవరెడ్డి,బొందిమడుగుల ఈశ్వర్‌రెడ్డి,ఎంపిటిసి రాజు,మాజీ సర్పంచ్ పురుషోత్తం,కోఆప్షన్‌మెంబర్ చాంద్‌భాషా,సోమశేఖర్‌రెడ్డి,సత్యప్పతో పాటు మరింతమంది ఆయా గ్రామాల వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ ప్రభుత్వ విద్యాసంస్థలను త్వరగా పూర్తిచేయాలి

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:**

కర్నూలు జిల్లా వ్యాప్తంగా మైనార్టీ విద్యార్థుల అభ్యున్నతి కోసం పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ విద్యాసంస్థలను త్వరగా పూర్తిచేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరు రంజిత్ బాషకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగప్ప, అబ్దుల్లాలు మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ ప్రభుత్వ విద్యాసంస్థలపైన సవితి తల్లి ప్రేమ చూపిందన్నారు. జిల్లా వ్యాప్తంగా రూ.55.42 కోట్లతో ఆదోని, కర్నూలు పట్టణ, మండల కేంద్రాల్లో విద్యార్థిని విద్యార్థుల కోసం ఫ్రీ మెట్రిక్, పోస్ట్‌మెట్రిక్ హాస్టల్లో ఐటిఐ, జూనియర్, డిగ్రీ కళాశాలలకు కేవలం శంఖుస్థాపన చేసి వాటిని పూర్తిచేయకుండా వదలివేయడం వల్ల చాల మంది నిరుపేద మైనార్టీ వర్గానికి చెందినటువంటి విద్యార్థులు వారి చదువులను మధ్యలో అపేశారన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం మైనార్టీ ప్రభుత్వ విద్యాసంస్థలపై దృష్టిసారించి త్వరగా పూర్తిచేయాలన్నారు. గణేష్‌నగర్ మైనార్టీ సంక్షేమ హాస్టల్‌లో సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అక్కడ మెను సరిగా పాటించడం లేదని అన్నంలో పురుగులు, పసుపునీళ్లు తినలేక అర్థాకలితో విద్యార్థుల చాల ఇబ్బందుల పడుతున్నారన్నారు. కలెక్టరు వెంటనే స్పందించి కర్నూలు ఆర్డీఓను విచారణ చేసి రిపోర్టును సబ్మిట్ చేయాలనేసి ఆదేశించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో అంజి పాల్గొన్నారు.

# వీధిలైట్లు,డ్రైనేజీ కాలువలు,సిసిరోడ్లు ఏర్పాటు చేయాలి

**దేవనకొండ,సెప్టెంబరు 2,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన దేవనకొండలో వీధిలైట్లు,సిసిరోడ్లు,డ్రైనేజీ కాలువలు నిర్మించడంలో అధికారుల నిర్లక్ష్య వైఖరి సరికాదని సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి ఎం నరసారావు ఆరోపించారు. సోమవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మేజర్ గ్రామ పంచాయతీ నందు గల సమస్యలపై స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో జరుగుతున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నందు ధర్నా నిర్వహించి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేజర్ గ్రామ పంచాయతీ నందు కొన్ని కాలనీల నందు వీధిలైట్లు లేక రాత్రి సమయంలో వీధికుక్కలు,విషసర్పాల బారి నుండి చిన్నపిల్లలు,వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సిసిరోడ్ల నిర్మాణం,డ్రైనేజీ కాలువల నిర్మాణం చేపట్టకపోవడంతో గ్రామంలో వీధులన్నీ మురికి కూపాలుగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. తాగునీటి పైప్‌లైన్లు మురికి కాలువల నందు ఏర్పాటు చేయడంతో లీకేజీలు వచ్చినప్పుడు అందులో నీరు కలుషితం అయ్యే ప్రమాదం ఉందని దీనిపై దృష్టి సారించాలన్నారు. మేజర్ గ్రామ పంచాయతీలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం తక్షణ చర్యలు చేపట్టి సమస్యలు పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో దశలవారి ఉద్యమాలకు సన్నద్ధమవుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ,ప్రజాసంఘాల నాయకులు వీరాంజనేయులు,భాష,సుల్తాన్,రామాంజనేయులు, వీరస్వామి, నాగరాజు, కోదండ,శ్రీనివాసులు,కోమేష్,నాగేంద్ర,మద్దిలేటి,విద్యార్థి,యువజన సంఘాల నాయకులు భాస్కర్,రామాంజి తదితరులు పాల్గొన్నారు.

# అదిక వర్షాలతో పంట దెబ్బతింటాయి కాపాడుకోండి

**కోవెలకుంట్ల,సెప్టెంబరు 2,ప్రభాతవార్త**

బంగాళ్ఖాగతము ఏర్పడిన అల్పపీడనము వల్ల గత రెండు రోజులుగా కురిసన బారీ వర్షాలకు, పంటలు దెబ్బతినే ప్రమాదము ఉందని వాటిని రైతులు కాపాడుకోవాలని ఎఓ నిరంజన్ సూచించారు. సోమవారము మండలంలోని పలు గ్రామాల్లో ఎఓ పర్యటించారు.ఈసందర్భముగా మొక్క జొన్న, మినుముచ, కందపంటలను ఎఓ పరిశీలించారు.ఈసందర్భముగా అయన మాట్లాడుతూ అదిక వర్షాల వల్ల పంట పొలాల్లో నీరు నిల్వ ఉందని నీటిని రైతుల వెంటనే బయలకు పంపే కార్యాక్రమాన్ని చేపట్టాలని అయన సూచించారు.

# ఉషా పోటీల్లో పథకాలు సాధించిన విద్యార్థినిలు

**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:**

ఆగష్టు 28, 29 తేదిల్లో రాజమండ్రిలో జరిగిన సీనియర్ రాష్ట్రస్థాయి ఉషా పోటీల్లో నాలుగు బంగారు, నాలుగు వెండి మరియు రెండు బ్రాంచ్ పథకాలు సాధించిన ఆత్మకూరు రోడ్డులో ఉన్న సెయింట్ మహిళా కళాశాల విద్యార్థినిలను ఆ కళాశాల ప్రిన్సిపాల్ డా.విజయ్ సిస్టర్ కళాశాల అవరణలో అభినందన సభ ఏర్పాటు చేసి విద్యార్థినులను అభినందించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని ప్రస్తుతం ఈ సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను ఎదుర్కోవడానికి ఉషు విద్య అవసరం అన్నారు. ఈకార్యక్రమానికి జిల్లా ఉప సంఘం కార్యదర్శి టి శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ఎస్ఐని మర్యాద పూర్వకంగా కలిసిన ఎన్‌డిఏ కూటమి నాయకులు

**హొళగుంద,సెప్టెంబరు 2,ప్రభాతవార్త :** హొళగుంద ఎస్ఐగా నూతనంగా భాద్యలు చేపట్టిన బాల నరసింహులును ఎన్‌డిఏ కూటమి నాయకులు నబీరసూల్,ఎర్రిస్వామి,హరూన్‌భాషా, అనిల్‌స్వామి, షేక్షావలి,బోయ రాము,రామలింగలు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా,పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలను కాపాడాలన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటివారైనా క్షమించకుండ కఠినంగా శిక్షించాలన్నారు. పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించిన వారికి న్యాయం జరిగేలా చూడాలన్నారు.

# రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

**వెలుగోడు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** అకాల వర్షాలకు రైతులు తక్షణమే పంటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు. సోమవారం మండలంలోని గుంతకందాల, గట్టుతాండ గ్రామాల్లోని క్షేత్రస్థాయిలో పర్యటించి దెబ్బతిన్న పంటలను ఆయన పరిశీలించారు. నీట మునిగిన పొలాలు త్వరగా కోలుకోవడానికి 5 సెంట్ల నారుమడికి కిలో యూరియా, కిలో ఫోటాష్ చల్లాలని సూచించారు. రైతులు సకాలంలో పంటల దిగుబడులు తగ్గకుండా ఎరువుల వాడకం చెపట్టాలని సూచించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి ఉన్నారు.

# అక్రమణకు గురయిన చెరువులను పరిరక్షించండి

**పాములపాడు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** మిట్టకందాల గ్రామంలో చెరువులు, కుంటలు, వాగులు, వంకలను ఆక్రమించి అన్యాక్రాంతం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు హేమరాజు, చెంచల రాజు, చిన్న వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సుభ్రదమ్మకు మిట్టకందాలలో అక్రమణకు గురయిన చెరువులను పరిరక్షించాలని వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చెరువులు అక్రమణకు గురవడంతో పంట పొలాలకు సాగునీరు. పాడి రైతులకు పశువులకు నీరులేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తహశీల్దార్ మిట్టకందాల గ్రామాన్ని సందర్శించి గ్రామ సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. సమగ్ర అధారాలతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు పెద్ద వెంకటేశ్వర్లు, సురేష్ వెంకటరమణలు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలకు అనుమతులు

### - ఎస్ఐ శరత్‌కుమార్‌రెడ్డి

**పగిడ్యాల, సెప్టెంబరు 2,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలంలోని వివిధగ్రామాలలో వినాయక పండుగ సందర్భంగా వినాయకుని విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నవారు సింగిల్ విండో విధానంతో అనుమతి తీసుకోవాలనీ ముచ్చుమర్రి ఎస్ఐ సి.శరత్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎస్ఐ సి.శరత్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేసేవారు వెబ్‌సైట్‌లో లేదా 7995095800 మొబైల్ నంబరుకు వాట్సాప్ ద్వారా "హై" అనీ మెసేజ్ సందేశం పంపిస్తే గూగుల్ లింక్ ద్వారా అవసరమైన సమాచారం నింపి రిజిస్ట్రర్ చేసుకోవాలన్నారు. అన్‌లైన్‌లో అప్లైచేసిన అనంతరం పోలీస్ వారు సదరు మండపాలను తనిఖీ చేసి అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా గమనించవలసిన విషయం ఏమంటే డిజె, ఎక్కువ శబ్దకాలుష్యం చేసే స్పీకర్లుకు అనుమతి లేదన్నారు. ఏలాంటి బాణసంచా చేయరాదనీ ముచ్చుమర్రి ఎస్ఐ సి.శరత్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

# ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు

కోడుమూరు,సెప్టెంబర్ 2, ప్రభాతవార్త : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతి వేడుకలు సోమవారం కోడుమూరులో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలు పట్టణంలో రెండు చోట్ల వైఎస్సార్ వర్ధంతి వేడుకలు జరిగాయి. స్థానిక వైఎస్సార్ విగ్రహం దగ్గర వైసీపీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో జరిగిన వర్ధంతి వేడుకలకు మండలంలోని ఆయా గ్రామాల నుంచి భారీగా వైసీపీ శ్రేణులు తరలివచ్చారు. ముందుగా వైఎస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మండల వైసీపీ కన్వీనర్ బి.రమేష్ నాయుడు మాట్లాడుతూ వైఎస్ హయంలో ఉమ్మడి రాష్ట్రాలల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి నేడు పేదల మదిలో చెదరని ముద్రగా నిల్చారన్నారు. ఆ మహానేత ప్రవేశపెట్టిన పథకాలనే ప్రస్తుత పాలన ప్రభుత్వాలు పేర్లు మార్చి కొనసాగిస్తున్నారన్నారు. ప్రజల గుండెల్లో నిల్చిన వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయబాటల్లో మనమంతా పయనిద్దామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల నుంచి వైసీపీ శ్రేణులు వైఎస్సార్ అమర్‌రహే అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు జడ్పీటీసీ సభ్యులు బరుసు రఘునాథ్‌రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు క్రిష్టారెడ్డి,జగదీష్,రవికాశన్న, రవిశంకర్, లింగమూర్తి,రాము,శీను,శివరాముడు,సోమన్న,మాసుం,కర్ణ,రాజు,మల్లేస్,మద్దిలేటి,మక్బుల్,లాయర్ ప్రభాకర్,ఏకాంబరం,కర్ణ,ప్రతాప్‌రెడ్డి,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# జనహృదయ నేత వైయస్ఆర్

**పాములపాడు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** ఆంధ్ర రాష్ట్ర ప్రజల జనహృదయనేత దివంగత ముఖ్యమంత్రి డా.వైయస్ఆర్ అని వైసీపీ మండల నాయకులు చౌదయ్య, కో-అప్సన్ మెంబరు ముర్తుజా వలి, మాలిక్, శివలింగంలు అన్నారు. సోమవారం దివంగత ముఖ్యమంత్రి వైయస్ఆర్ 15వ వర్ధంతి సందర్భంగా పాములపాడు లోని వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమానికి వైయస్ఆర్ ఎంతో కృషిచేశారన్నారు. అంతేకాకుండా రైతన్నల అభ్యున్నతి కోసం పాటుపడ్డ మహానీయుడు వైయస్ఆర్ అని తెలిపారు. దేశంలోనే అర్హులైన పేదలందరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైయస్ఆర్ అని కొనియాడారు. నాయకులు స్వామిదాసు, శ్రీనివాసులు, నాగిరెడ్డి, రాజన్న, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థ సేవకుడు పవన్‌కళ్యాణ్

### -జనసేన నాయకురాలు రేఖాగౌడ్

**చిలకలడోణ(మంత్రాలయం),సెప్టెంబర్ 2,ప్రభాతవార్త:** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి,జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ నిస్వార్థ సేవకుడని,అందులో భాగంగానే రాష్ట్ర ప్రజలకు తనస్వార్థం ఆలోచించకుండా సేవ చేస్తున్నాడని జనసేన పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంఛార్జ్ రేఖాగౌడ్ అన్నారు.సోమవారం పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా మండల పరిధిలోని చిలకలడోణ గ్రామంలో ఉన్న కెజిబివి పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.విద్యార్థినుల మధ్య కేక్‌కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు.మిఠాయిలు తినిపించి పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఇలాంటి జన్మదిన వేడుకలు పవన్ కళ్యాణ్ మరెన్నో జరుపుకోవాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో కెజిబివి పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పేదప్రజల గుండెచప్పుడు వైఎస్సార్..!

**హొళగుంద,సెప్టెంబరు 2,ప్రభాతవార్త :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పేదప్రజల గుండెచప్పుడు డాక్టర్ స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని వైసిపి మండల కన్వీనర్ షఫీవుల్లా,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావ శేషప్ప,ఎంపిపి తనయుడు ఈసా,వైస్ ఎంపిపి తనయుడు కెంచప్ప,కోకన్వీనర్ రవి,ఎస్‌కె గిరిలు అన్నారు. సోమవారం వైఎస్సార్ 15వ వర్ధంతి సందర్భంగా హొళగుందలో వైఎస్సార్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాలకు సంక్షేమ పథకాలు చూపించిన మహనీయుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. .ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు హనుమప్ప,ఎంపిటిసి మల్లికార్జున,షేక్షావలి, మల్లయ్య, రమేష్,సర్పంచ్ తనయుడు పంపాపతి, కృష్ణ,మఠం మహేష్,రహంతుల్లా,భాషా, సోమిరెడ్డి, సిద్దప్ప,శేఖర్,ఈరన్న,దేవన్న,సవారప్ప,రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ వైఎస్సార్ మరియు ఎర్రబోతుల వర్ధంతి వేడుకలు

**కొలిమిగుండ్ల, సెప్టెంబర్2, ప్రభాతవార్త:**

కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో సోమవారం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరియు బనగానపల్లె వైఎస్సార్‌సీపీ నాయకుడు ఎర్రబోతుల వెంకటరెడ్డిల వర్ధంతి సందర్భంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు వారి చిత్ర పటాలకు పూలమాలలువేసి నివాళులర్పించి వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి చేసిన అభివృద్ధి గురించి కొనియాడారు. అలాగే మా తండ్రి అయిన ఎర్రబోతుల వెంకటరెడ్డి ఆశయాలకు అనుగుణంగా కుమారులమైన మేము కూడా మా తండ్రి బాటలోనే నడుస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ అంబటి గురివిరెడ్డి, కాటసాని ప్రసాదరెడ్డి, పేరం సత్యనారాయణరెడ్డి, న్యాయవాది మహేశ్వరరెడ్డి, రాజారెడ్డి, నందిపాడు గురివిరెడ్డి, కోటపాడు ఈశ్వర్‌రెడ్డి, కామిని గోపాల్‌రెడ్డి, డీలర్ వెంకట్రామిరెడ్డి, ఆయా గ్రామాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనా న్నరు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం..

**తుగ్గలి,సెప్టెంబరు 2,ప్రభాతవార్త :** రక్తదానం ప్రాణదానంతో సమానమని జనసేన పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు క్రాంతి కుమార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో జనసేన పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ అధ్యక్షుడు,డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించుకుని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో 26మంది జనసైనికులు రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకుకు రక్తదానం చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జనసైనికులు మాట్లాడుతూ అత్యవసర సమయాలలో రోగులు ,క్షతగాత్రులకు అవసరమైన రక్తం అందించి ఊపిరి పోసే ప్రాణదాతలుగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్,ల్యాబ్ టెక్నీషియన్ కిరణ్‌కుమార్,ఇర్ఫాన్, శివ,మౌలాలితో పాటు జనసైనికులు హమ్మద్‌భాష,జయంత్, చంద్రశేఖర్, కర్ణ,అశోక్‌తో పాటు మరింతమంది జనసైనికులు పాల్గొన్నారు.

# పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న రమాకాంత్‌రెడ్డి

**పెద్దకడుబూరు,సెప్టెంబరు 2,ప్రభాతవార్త :** రాష్ట్ర డిప్యూటీ సిఎం కొణిదెల పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో టిడిపి తెలుగు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. సోమవారం జనసేన నాయకులు ఏర్పాటు చేసిన ప్రత్యేక రక్తదాన శిబిరంలో మండల జనసేన అధ్యక్షులు జిలకర గణేష్‌తో కలిసి హాజరయ్యారు. పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా జనసైనికులు మొక్కలు నాటే కార్యక్రమం,రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడంపై జనసేన నాయకులను రమాకాంత్‌రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు సినీ నటుడుగానే పవన్‌కళ్యాణ్ తెలుసని ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సిఎంగా పవన్‌కళ్యాణ్ చాలామందికి తెలుసు అన్నారు. ఆయన రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వంలో సిఎం చంద్రబాబునాయుడు పవన్‌కళ్యాణ్‌కు ముఖ్యమైన భాద్యతలు అప్పజెప్పడం అభినందనీయమన్నారు. పవన్‌కళ్యాణ్ సారథ్యంలో గ్రామ పంచాయతీలకు పూర్వవైభవం వస్తుందన్నారు. జనసేన కార్యకర్తలు రాజకీయాలతో పాటు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామానికి చెందిన జనసేన,టిడిపి యువకులు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన యువకులకు సర్టిఫికేట్లను అందచేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి,జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గార్గేయపురంలో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు

**కర్నూలు రూరల్,సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** కోడుమూరు నియోజకవర్గంలోని గార్గేయపురం గ్రామంలో సోమవారం వైసీపీ అసెంబ్లీ ఇంచార్జు ఆదిమూలపు సతీష్ ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా వైసీపీ శ్రేణులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం శ్రేణులంతా వైఎస్సార్ అమర్ రహే అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడారు. సంక్షేమ ప్రదాత .. అభివృద్ధి విధాత .. పెద ప్రజల ఆశాజ్యోతి వైస్సార్ అంటూ శ్రేణులంతా మన్నన చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జడ్పీటీసీ సభ్యులు ప్రసన్న కుమార్,మండల ఉపాధ్యక్షులు నెహమియా, గూడూరు జడ్పీటీసీ మౌలాలి,ఉల్చాల సర్పంచ్ విద్యాసాగర్,ఎంపీటీసీ సభ్యులు మద్దిలేటి,క్రిష్ణ, ప్రతాప్‌రెడ్డి,శ్రీధర్‌రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు డి.వాసు,కొంతలపాడు శ్రీనివాసరెడ్డి,సురేష్,రామక్రిష్ణ యాదవ్,పెద్ద భద్రారెడ్డి,చిన్న భద్రారెడ్డి,రేమట సంపత్‌కుమార్,మధుశేఖర్,అల్లావుద్దీన్,శివుడు,ఎదురూరు వెంకటేష్,పి.రుద్రవరం వెంకటేష్,దస్తగిరి,బజారి,పడిదంపాడు వెంకటేష్,మోహన్‌బాబు,కక్బుల్ భాషా,ప్రసాదు, ఆదాము, ఎల్లరాజు తదితరులు పాల్గొన్నారు.



# విగ్రహాలు ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి ; ఎస్ఐ

**హాలహర్వి, సెప్టెంబర్02, ప్రభాతవార్త:** వినాయక చవితి విగ్రహాలు ఏర్పాటుకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని హాలహర్వి ఎస్ఐ చంద్ర తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలోని ఆయా గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించే వారు విగ్రహాలు ఏర్పాటు కోసం పోలీసు వారి అనుమతి తప్పనిసరి తీసుకోవాలని ఆయన తెలిపారు. మండలంలోని వినాయక చవితి ఉత్సవాలకు మూడు రోజులపాటు మాత్రమే అనుమతి ఇవ్వడం జరుగుతందని ఆయన తెలిపారు. వినాయక చవితి ఉత్సవాల్లో ఎవరైనా అల్లర్లు సృష్టించిన, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, వీరారెడ్డి, పోలీసులు గోవర్ధన్, రంగానాయక్, అశోక్, అయ్యస్వామి పాల్గొన్నారు.

# వాగులు వంకల వద్ద నిఘా పెట్టండి

**- పంట నష్టంపై ప్రాథమిక నివేదికలు ఇవ్వండి**
**- జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా**

**నంద్యాల,సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:**
భారీ వర్షాలతో వాగులు, వంకలు పొంగి బ్రిడ్జిలపై ప్రవహిస్తున్న నీటికి ఇరువైపుల నిరంతరం నిఘా ఉంచి రాకపోకలకు అనుమతించవద్దని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సెంటినరీ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా భారీ వర్షాలు, పిజిఆర్ఎస్, సంక్షేమ హాస్టళ్ళ పనితీరు, ఈ-పంట, పారిశుధ్యం,రక్షిత మంచినీటి సరఫరా తదితర అంశాలపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతు రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో బ్రిడ్జిలపై పారుతున్న నీటిలోకి రాకపోకలు నిలుపుదల చేసి ఇరువైపులా నిరంతరం నిఘా ఉండాలని అధికారులను ఆదేశించారు. ప్రధానంగా నల్లమల అటవీ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాల వల్ల శ్రీశైలం, నందికొట్కూరు నియోజకవర్గాలలోని అన్ని మండలాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయని నీరు నిల్వ ఉండకుండా బయటికి పంపేందుకు చర్యలు తీసుకుంటు అక్కడి ప్రజానికానికి సంభంధిత అధికారులు అందుబాటులో వుండి అత్యవసర సేవలు అంధించాలన్నారు. వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలు,పండ్ల తోటలు,పశు నష్టాన్ని అంచనావేసి ప్రాథమిక నివేదికలు అందజేయాలని వ్యవసాయ వ్యవసాయ అనుభంధ రంగాల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో జరిగిన నష్టాన్ని అంచనా వేసి ఇవ్వాలని, అంకెల గారిడి ఇస్తే చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు.జిల్లాలో ఈ-పంట నమోదు నత్త నడకగా నడుస్తోందని ఇప్పటికే పూర్తి అయివుంటే ప్రయోజనకరంగా ఉండేదని నిర్ణీత గడువులోగానైనా పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 27,203 మట్టి మిద్దెలు ఉన్నాయని వర్షాల వల్ల పాక్షికంగా పూర్తిగా దెబ్బతిన్న గృహాల నివేదికలు ఇవ్వావలని పంచాయితీ అధికారిని ఆదేశించారు. జిల్లాలో పారిశుధ్య చర్యలు ముమ్మురం చేసే ఆరోగ్యం జిల్లాగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పంచాయితీ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పెద్ద ప్రభుత్వ యంత్రాంగొం ఉండి కూడా వేంపెంట గ్రామంలో 30 డయేరియా కేసులు నమోదు అయ్యాయన్నారు. ఆర్‌డభ్ల్యూఎస్ ఏఇలు క్షేత్రస్థాయిలో అధ్వాన స్థితిలో పని చేస్తున్నారని కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. జిల్లాలో ఉన్న142 సంక్షేమ హాస్టళ్ళ విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహార పదార్థాలు ఇవ్వడంలేదని, ఆదివారం జరిగిన సంఘటన గుర్తు చేస్తు ఇకపై ఎక్కడైన హాస్టళ్ళలో మెనుప్రకారం ఇవ్వక పోతే తీవ్రమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ.ఎ.పద్మజ,జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# లక్ష్యాల మేరకు ఇళ్ల నిర్మాణం : కలెక్టర్ పి.రంజిత్ బాషా

**: ఉపాధి హామీ ద్వారా వంద రోజులు పని**



**కర్నూలు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :**
నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా హౌసింగ్ అధికారులను ఆదేశించారు. ఇళ్ళ నిర్మాణాలు, ఉపాధి హామీ పథకం అమలు, పారిశుద్ధ్యం, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ షెడ్ల నిర్వహణ అంశాలపై స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. మండల వారీగా స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవో లతో పురోగతిపై సమీక్షించారు ..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్ళ నిర్మాణంలో జిల్లా చాలా వెనకబడి ఉందన్నారు. ఇళ్ళ నిర్మాణాలను వేగవంతం చేసి వంద రోజుల్లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. తొలుత రూఫ్ కాస్ట్, రూఫ్ లెవెల్ స్థాయిలో ఉండే ఇళ్ల నిర్మాణాలపై దృష్టి సారించి వాటిని పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వచ్చే వారం పురోగతి లేకుంటే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఉపాధి హామీలో భాగంగా ఇళ్ళ నిర్మాణాల్లో 90 పర్సన్ డేస్ కల్పన లో కూడా ఎంపిడిఓలు దృష్టి పెట్టలేదని కలెక్టర్ పేర్కొన్నారు. పెన్షన్ పంపిణీ, హౌసింగ్, ఉపాధి హామీ పథకం అమలుపై ఎంపిడిఓ లు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. ఉపాధి హామీ పనుల కల్పనకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ ఆదేశించారు. అవకాశం ఉన్న చోట హార్టికల్చర్ ప్లాంటేషన్ పెద్ద ఎత్తున చేపట్టే విధంగా హార్టికల్చర్, డ్వామా అధికారులు సమన్వయంతో ప్రణాళికలు రూపొందించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. చెత్త సంపద తయారీ కేంద్రాలను అక్టోబరు 2వ తేది నాటికి అన్ని వినియోగంలోకి తెచ్చేందుకు ఎంపిడిఓలు, ఈఓపిఆర్డిలు చర్యలు తీసుకోవాలన్నారు. కర్నూలు జిల్లా పెన్షన్ల పంపిణిలోనే మరోసారి రాష్ట్రంలో (99.47%) మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ఇందుకు కృషి చేసిన పిడి డిఆర్డిఎ, సిబ్బంది, సచివాలయ సిబ్బందికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. గ్రామాల్లో ఎటువంటి సీజనల్ వ్యాధులు నమోదు కాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోలాహలంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**నందికొట్కూరు,సెప్టెంబర్ 2,ప్రభాతవార్త:**
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, సినీనటులు కొణిదెల పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు జనసేన నాయకులు, కార్యకర్తల మధ్య బైక్ ర్యాలీలు కోలాహలంగా జరిగాయి. సోమవారం పట్టణ డిగ్రీ కళాశాల ఆవరణంలో శ్రీరామ థియేటర్స్ అధినేత ఎం.రామిరెడ్డి ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలకు నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణి చేశారు. అనంతరం కళాశాల ఆవరణం లో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే నారా చంద్రబాబు నాయుడు లాంటి అనుభవం ఉన్న నాయకుడు ఎంతో అవసరమని కూటమి ఏర్పాటుకు ఎంతో కృషి చేశారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చింతా సురేష్‌బాబు, నవీన రెడ్డి, మధు, సంపత్, టి.డి.పి. నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**ఆదోని,సెప్టెంబరు 2,ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా ఆదోని జనసేన పార్టీ ఇంచార్జ్ మల్లప్ప నేతృత్వంలో పలు కార్యక్రమాలు చేపట్టారు. కూటమి డిప్యూటీ సిఎం జన్మదిన వేడుకలకు నియోజకవర్గ కూటమి నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి,మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, డిఎస్పీ సోమన్న,బిజెపి నాయకులు విట్టా రమేష్,టిడిపి నాయకులు గుడిసె కృష్ణమ్మ,శ్రీకాంత్‌రెడ్డి,ఉమ్మిసలీంలు హాజరయ్యారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జనసేన ఇంచార్జ్ మల్లప్ప మాట్లాడుతూ రాష్ట్ర డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ రాజకీయ రంగప్రవేశం ముందునుండే ప్రపంచ మేధావుల ఆదర్శాలను పాటిస్తూ సామాజిక సేవా దృక్పథంతో నడిచేవారన్నారు. మెగా అభిమానులు అయిన మేము వారి కుటుంబాల ఆశయాల అడుగుజాడల్లో నడుస్తూ ప్రజా రాజ్యం,జనసేన పార్టీలో కొనసాగుతూ ప్రజల సంక్షేమానికి పాటు పడుతున్నామన్నారు. యావత్తు రాష్ట్ర ప్రజలు రాజకీయంలో పవన్ కళ్యాణ్ తీసుకునే నిర్ణయాలను స్వాగతిస్తున్నారన్నారంటే పవన్ దృష్టి అంతయు ప్రజల సంక్షేమం కోసమే పరితపిస్తు న్నాడన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఈఓ,పట్టణ టుటౌన్ పోలీస్‌స్టేషన్ సిఐ,జనసైనికులు రేణువర్మ, మహేష్, వెంకట రాముడు, చిరుత రాజశేఖర్,పులిరాజు,శ్రీనివాసులు,టిడిపి మాజీ కౌన్సిలర్ తిమ్మప్ప, బుద్దారెడ్డి,గోపాల్‌రెడ్డి,లక్ష్మీనారాయణ,బిజెపి నాయకులు నాగరాజు గౌడ్,శ్రీనివాస్ ఆచారి,తాయన్న తదితరులు పాల్గొన్నారు.

# తగ్గని పెద్దవాగు ఉధృతి... ఆందోళనలో జనం

**కొత్తపల్లి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్తః**
మండలంలోని శివపురం నుంచి ఎం లింగాపురం వెళ్లె రహదారిలో నాలుగు రోజులు కురుస్తున్న వర్షంతో పొంగిన పెద్దవాగు ఉధృతి తగ్గకపోవడంతో 10 గ్రామాల ప్రజలు కొత్తపల్లి మండలకేంద్రానికి, ఆత్మకూరు పట్టణానికి వెళ్లేందుకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. శనివారం ఉదయం ఇవతలి ఒడ్డు నుంచి తాడు అవతలి ఒడ్డున పట్టుకొని దాని సహాయంతో ప్రమాదకరం వాగు దాటారు. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని తాడుతో ప్రమాదకరంగా సాగిస్తున్న రాకపోకలను అపేశారు. అత్యవసరమైన వారిని ట్రాక్టర్ల సహాయంతో అవతలి ఒడ్డుకు చేరుస్తున్నారు. గత మూడు రోజులుగా ఆగ్రామాలకు రాకపోకలు ఆగిపోవడంతో నిత్యావసర సరుకులు తెచ్చుకునేందుకు పట్టణానికి వెళ్లె సౌకర్యం లేక జనం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తహశీల్దార్ ఉమారాణి ఎద్దులేరువాగును పరిశీలించారు. ఎవరికి ఎటువంటి అపాయం కలుగకుండా గట్టి భద్రత చర్యలు తీసుకోవాలని రెవిన్యూ, పోలీస్ సిబ్బందికి సూచించారు. ఏటా వాగు పొంగింతే ఇవే కష్టాలు తప్పట్లేదని వంతెన నిర్మించాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



# చిరువ్యాపారులపైనే.. ప్లానింగ్ అధికారుల ప్రతాపం

**నంద్యాల,సెప్టెంబరు 2,ప్రభాతవార్తప్రతినిధి**
నంద్యాల మున్సిపాల్టి అంటే అక్రమాలకు మారు పేరుగా నిలుస్తున్నదని కౌన్సిల్ సమావేశాలత్లో అరచి గీపెట్టినే కూడా మున్సిపాల్టి అదికారులకు కనువిప్పు మాత్రము కలుగదు కాని వారి ప్రతాపమంతా రోడ్డు మీద, రోడ్ల పక్కన ఉన్న చిరువ్యాపారులపైనే చూపిస్తున్నారు తప్ప పెద్ద పెద్ద భవనాలు, అక్రమంగా ఎలాంటి అనుమతుల లేకుండా నిర్మాస్తున్న కూడా అవి కనిపించడము లేదనే ఆరోపనులు వినిపిస్తున్నాయి. నంద్యాల మున్సిపాల్టి అంతా లంచాల, అవినీతి మయం అయిందని కౌన్సిల సభ్యులు ప్రతి సమావేసాల్లో అరుస్తున్నారు. కాని వారు అరచేది కేవలము అరగంట మాత్రమే నే రీతి మున్సిపాల్టి అదిరుల వ్యవహిరిస్తున్నారని సాక్షత్తు మున్సిపాల్టిలో అదికార పక్షమైన వైస్ చైర్మన్ అన్నారు.కాని వారిక మాత్రమే చీమకుట్టినట్లు కూడా లేదు. చివరికు సాక్షత్తు చైర్మన్‌కు కూడా తెలియకుండి అజెండాను తయారు చేస్తున్నారని విమర్శలు లేక పోలేదు. అలాగే



మున్సిపాల్టిలో గేల్లు వేలాలు కూడా వారికి అవువైన వారికే కేటాయించారని ఆరోపించారు. ఎలాంటి ముందస్తు సమాచారాలు లేకుండా వేలాలు చేపట్టారని ఆరోపించారు. తనకు వద్దకు చాలా మంది వచ్చి డిపాజిట్టు చెల్లిసా ఠతమంటే వెనుకకు పంపారని చెప్పారని చైర్మన్ అన్నారు.పాత వేలం పాటను వెంటనే రద్దు చేస్తు జివో పాస్ చేశారు. ఇలా ఎన్నో జరుగుతున్నా వారిక మాత్రము చీమ కుట్టినట్లు కూడా చలకు లేదని ఆరోపనుల ఉన్నాయి , సమావేషాల్లో బంగారు పుట్ట గురించి చైర్మన్ టౌన్ ప్లానింగ్ అదికారులను ప్రశ్నించిన సరైన సమాదానము చెప్పలేదు. అసలు దానిపై నివేదిక ఎందకు ఇవ్వలేదని అగ్రహు వ్యక్తం చేశారు కాని వారు మాత్రమే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారిస్తున్నారు తాము పని చేస్తున్నామని నిరూపించడానిక క్రాంతినగరు ఉన్న విద్యుత్ అపీసు వద్ద ఉన్న పేల బంకులపై అదికారులు ప్రతాపము చూపించి వాటిని తొలగించారు. సరే అది మంచి పని కాఇన బంగారు పుట్ట వద్ద శరవేగము నిర్మాణము జరుగుతున్న భవనాల జోలికి ఎందుకు వెల్లడము లేదని జనము ప్రత్యక్షంగా అంటున్నారు. అంటే పేద బ్రతులకుపై కొరడా ఝులిపిన వారు అయితే ఏమి చేయ్యలేరు కాని పెద్ద జోలికి వెళ్లితే వచ్చేరాబడి ఏమౌతోందోననే భయపడుతున్నారనే ఆరోపనులు వినిపిస్తున్నాయి. ఇప్పటికైన పేదల బ్రతుకులపై కొరడా మాని మీ కొరడా పెద్ద పెద్ద భవంతుల మీద చూపాలని జనం కోరుతున్నారు.

# పేదల జీవితాల్లో వెలుగు నింపిన నాయకులు రాజన్న

**- ఎమ్మెల్సీ ఇసాకుభాష**



**నంద్యాల,సెప్టెంబరు 2,ప్రభాతవార్తప్రతినిధి**
రాష్ట్ర వ్యాప్తంగా పార్టిలకు అతీతంగా ఎంతో మంది పేదల జీవితాల్లో రాజన్న వెలుగు నింపాడాని ఎమ్మెల్సీ ఇస్సాకు బాష, మున్సుపల్ చైర్మర్ మాబున్నీసా వైయస్ చైర్మన్‌లు గంగిశెట్టి శ్రీదరు, పాంషావలిలు అన్నారు. సోమవారము దివంగత రాజశేఖరెడ్డి 15వం వర్థింతి రావడముతో మాజీ ఎమ్మెల్ఏ శిల్పారవిచంద్రకిశోరురెడ్డి ఇ ంటిలో ఏర్పాటు చేసిన రాజన్న చిత్ర పటానికి వైసిపి నాయకులు, కార్యకర్తలు, పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరము నాల్గు రోడ్డ కూడలి వద్ద ఉన్న వైయస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భముగా ఎమ్మెల్సీ, ఇసాకుభాషా, చైర్మన్ మాబున్నీసాలు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి మహానేత డాక్టరు వైయస్ రాజశేఖరెడ్డి పేదవల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నలిచారని అన్నారు. ఈ హానేత మనందరికని విడిచి వెల్లిపోయి నేటికి 15 సంవత్సరాలు గడిచాయాయంటే ఎంతో బాదాగా ఉందని అన్నారు. డాక్టరు వైయస్‌అర్ పేద ప్రజలలకు ఉపయోగకరమైన సంక్షేమ పథకాలల్లో అరోగ్యశ్రీ 104,108 జలయజ్ఞం వటంఇ బృహత్తర ఫథకానలు ప్రవేషపెట్టారిన అన్నారు. అలాగే ముస్లీం మైనార్టిలకు నాలుగు శాతము రిజర్వేషన్ కల్పించి మైనార్టిల జీవితాలకు ఊత నిచ్చారని చెప్పారు. ఇటువంటి గొప్ప పథకాలను ప్రవేషపెట్టి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని పొందారని డాక్టరు వైయస్‌అర్ మరణంలేని మమానేత అన్నారు. డాక్రటు వైయస్‌అర్‌ను రాజకీయ మార్గదర్శకుడిగా తీసుకోవాలని వారి స్ఫూర్థి అదర్శాలను ప్రలి ఒక్కరు కొనసాగించాలని పిలుపు నిచ్చారు. చైర్మన్ మాట్లాడుతూ మహనేత పెద్దాయన శర్థింతి పురస్కరించుకుని వారికి ఘన నివాళ్లు అర్పించడము తాను చేసుకున్న పుణ్యమన్నారు. ఉమ్మడి అంధ్రప్రదేశ్ రాష్టంలో డాక్టరు వైయస్‌అర్ అనేక సంక్షేమ అబివృద్ధి కార్యక్రమాలను చేపట్టి పేదల గుండెల్లో స్థానాన్ని సంపాదించారని చెప్పారు. మహానేత అవాయాలను సాదించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో రాష్టట డైరెక్టర్లు చంద్రశేఖరు, డాక్టరు వశికళ,రెడ్డి ఇంటర్నేనల్ హ్యూమన్ రైట్సు ప్రొటెక్షన్ కమీషన్ ఎపి స్టేట్ జనరల్ సెక్రటరీ దాల్‌మిల అమీర్, మాజీ మున్సుసలఖ్ చైర్మన్ కైపరాముడు, దేశం సుదాకరరెడ్డి, ముసీక్ల ం జేఏసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా వినాయక చవితి పండుగను జరుపుకుందాం..!

**- డిఎస్‌పి బి వెంకటరామయ్య**




**ఆలూరు,సెప్టెంబరు 2,ప్రభాతవార్త :** ప్రశాంతంగా వినాయక చవితి పండుగను జరుపుకుందామని పత్తికొండ డిఎస్‌పి బి వెంకటరామయ్య అన్నారు. సోమవారం ఆలూరు పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ వెంకట నరసింహులు అధ్యక్షతన స్టేషన్ ఆవరణలో వినాయక చవితి పండుగపై మత పెద్దలు,కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఎస్‌పి వెంకటరామయ్య మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలోని పట్టణ,గ్రామాల్లో ప్రతిఒక్కరు అన్నదమ్ముల వలె ఒకరినొకరు కలిసిమెలసి పండుగలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. వినాయక చవితి పండుగను కూడా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ప్రతిఒక్కరు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. అలాగే విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పక తీసుకోవాలన్నారు. నిమజ్జనం అయ్యేంతవరకు భాద్యతగా పోలీసులకు సహకరించాలని సూచించారు. ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన ఫోర్టల్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలకు పోలీసులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాసనాయక్,తహశీల్దార్ గోవింద్ సింగ్,ఎంపిడిఓ అల్లాబకాష్,అన్ని మతాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీలను గడువులోగా పరిష్కారించండి



**నంద్యాల,సెప్టెంబర్ 2,ప్రభాతవార్త:**
జిల్లా కేంద్రంలో పిజిఆర్ఎస్ వ్యవస్థను పటిష్టం చేశామని,ప్రజా సమస్యలపై వెంటనే స్పంధించి వేగవంతంగా పరిష్కారించేందుకు ప్రత్యేక శ్రశద్ద తీసుకోఆలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సెంటినరీ హాలులో పబ్లిక్ గ్రీవెన్ రిడ్రసెల్ సిస్టం కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించారు. డిఆర్వో ఎ.పద్మజ, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు ఉమామహేశ్వరీ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలి..!

**- ఇంచార్జ్ సబ్ కలెక్టర్ విశ్వనాథ్**

**ఆదోని,సెప్టెంబరు 2,ప్రభాతవార్త :** పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యతగా గడువులోగ పరిష్కారించాలని ఇంచార్జ్ సబ్ కలెక్టర్ విశ్వనాథ్ అన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాయలంలో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం-పిజిఆర్ఎస్ కార్యక్రమంలో పాల్గొని డివిజన్‌లోని ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ గడువులోపు నాణ్యతగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండ చూడాలన్నారు. వచ్చిన అర్జీలను ఏ ఒక్క అధికారి నిర్లక్ష్యం చేయకుండ ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్జీదారులకు సంతృప్తి పరిచేలా చూడాలని అధికారులకు సూచించారు. అనంతరం ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయపు పరిపాలనాధికారి కె వసుంధర,డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లు ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, శ్రీనివాసరాజు,డిప్యూటీ డిఎంహెచ్ఓ సత్యవతి,డిఎల్‌పిఓ నూర్జహాన్,డిఎల్‌డిఓ నాగేశ్వరరావు,గృహ నిర్మాణ శాఖ డిప్యూటీ ఇంజనీర్ రవికుమార్, ఉపతహశీల్దారు పెద్దయ్య,వలిభాష తదితరులు పాల్గొన్నారు.



# వారణాసిలో..

**: కూచిపూడి నృత్యంలో శాతనకోట బాలిక అత్యుత్తమ ప్రదర్శన**



**నందికొట్కూరుటౌన్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :**
నందికొట్కూరు మండలం శాతనకోట గ్రామానికి చెందిన శ్రీధర్‌రెడ్డి, వందనల కుమార్తె విన్మయశ్రీ కూచిపూడి నృత్యంలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి ఉత్తమ ప్రదర్శనతో వరల్డ్ రికార్డ్స్ హోల్డర్ మెడల్ సాధించడం పట్ల పలువురు బాలికను అభినందించారు. సోమవారం బలిక తండ్రి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ కూచిపూడి నృత్యంలో ప్రత్యేక శిక్షణ పొందిన తన కూతురు వారణాసిలో ఇంటర్నేషనల్ కార్నటిక్ మ్యూజికల్స్ అండ్ డ్యాన్సర్స్ (ఐసిఎండిఎ) అధ్వర్యంలో నిర్వహించిన శివతాండవంలో విన్మయశ్రీ 10వ వరల్డ్ రికార్డు మెగా ఈవెంట్‌లో వరల్డ్ రికార్డ్స్ హోల్డర్ మెడల్ సాధించిందన్నారు. అతి చిన్న వయస్సులో విన్మయశ్రీ చూపిన ప్రతిభ పట్ల పలువురు ప్రముఖులు బాలికను అభినందించారు.

# జెసిబితో మట్టిని తొలగించిన అధికారులు

**- ప్రభాతవార్తకు స్పందన**



**పగిడ్యాల,సెప్టెంబరు 2,ప్రభాతవార్త :**
బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల రెండురోజులుగా ఎడతెరిపిలేకుండా భారీగా కురు స్తున్న వర్షాలవల్ల లోతట్టు ప్రాంతంలో నివాసం వుంటున్న వారి ఇల్లు జలమయం అయ్యాయి. డ్రైనేజి కాలవలున్నా మట్టిపూడిపోవడంతో వర్షనీరు నిల్వ వుండటంతో పోవడానిక "వీలు లేక ఇండ్లలో చేరడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు." పగిడ్యాల మండలంలో జలమైన ఇల్లు" అనే శీర్షికన జాతీయ వార్త దినపత్రికలో అదివారం వచ్చిన వార్తకు స్పందించిన ఎంపిడిఓ బివి.వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి ఆధ్వర్యంలో జెసిబితో సోమవారం పూడిపోయిన డ్రైనేజి కాలువలలోని మట్టిని తొలగించి పంచాయతీ సిబ్బందిచేత శుభ్రంచేయించడంతో ఇండ్ల చుట్టుచేరిన వర్షం వర్షం నీరు వెళ్లి పోవడంతో జెడ్పీపాఠశాల సమీపంలో ఉన్న కాలనీవాసులు ఊపిరిపీల్చుకున్నారు. వార్తకు స్పందించినఅధికారులు సమస్యను పరిష్కరించడంతో కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులు పంటల నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలి

**- పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి**



**గడివేముల, సెప్టెంబర్02, ప్రభాతవార్త;**
రైతులు తప్పనిసరిగా పంటల నమోదు చేయించుకోవాలని, ఈ పంట నమోదుపై రైతులకు అవగాహన కల్పించి ప్రతి రైతు తమ పంటను నమోదు చేసుకునేలా చూడాలని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. గడివేములలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారంనాడు వర్షాభావ స్థితులపై అధికారులతో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతిరైతు ఈ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. రైతు భరోసా, కనీస మద్దతు ధరలకు అమ్ముకునే అవకాశం, పంటలబీమా, సున్నా వడ్డీ, పెట్టుబడి రాయితీ వంటి ప్రభుత్వ పథకాలు అన్నింటికీ ఈ పంట నమోదునే కీలకమని చెప్పారు. మండలవ్యాప్తగా దాదాపు 14 వేల ఎకరాల్లో పలు రకాల పంటలు వేయగా కేవలం 7 ఎకరాల్లో మాత్రమే ఈ పంట నమోదు చేశారని, మిగిలిన రైతులు త్వరితగతిన పంటను నమోదు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# దిబ్బల సోమప్పస్వామి రథోత్సవం

**హాలహర్వి, సెప్టెంబర్02, ప్రభాతవార్త;**
మండలంలోని గూళ్యం గ్రామ సమీపంలో వెలిసిన శ్రీ దిబ్బల సోమప్పస్వామి రథోత్సవ ఉత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి. ఉదయం స్వామివారికి ఆకుపూజలు, పంచామృతాభిషేకం, పాలాభిషేకం, గణపతిపూజ తదితర విశేష పూజలునిర్వహించారు. అనంతరం స్వామివారి కుంభోత్సవం,గంగా జలాభిషేకం, మంగళారతులు, నందికోలు, గొరవయ్యల నృత్య ప్రదర్శన తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రంస్వామి వారి ఉత్సవమూర్తులను పల్లకిలో ఊరేగించి రథం ప్రతిషి ంచారు. ఆలయ అర్చకులు సోమన్న, దిబ్బలింగలు రథోత్సవానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల జయ జయ ధ్వనులతో స్వామివారి రథచక్రాలు ముందుకు కదిలాయి. ఎదురు బసవన్నగుడి వరకురథాన్ని లాగి అక్కడ ఎదురు బసవన్నకు పూజలు చేసి తిరిగి రథాన్ని యదాస్థానంలో లాగారు. స్వామివారి ఉత్సవాలను తిలకించేందుకు వివిధ గ్రామాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తులకు ఆలయ కమిటీ సభ్యులుచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హాలహర్వి ఎస్ఐ చంద్ర బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు దిబ్బలింగ, బసవరాజు, సోమయ్య, గాదిలింగ తదితరులు పాల్గొన్నారు.

